నేటి దినపత్రిక
సూర్య
గురువారం
21 మార్చి
2024
పేజీలు 10
అమరావతి
గుంటూరు, కృష్ణా

## అమ్మకంలో...
# దళారులదే దందా

- ఫ్లోర్ల వారీగా రేట్లు కట్టి వ్యాపారం
- కార్పొరేషన్ అదాయానికి కోట్లలో గండి
- సహకరిస్తున్న ఉన్నతాధికారులు
- ప్లాను దరఖాస్తుల సమాచారాన్ని చేరవేస్తున్న సిబ్బంది
- అధికారులతో మాట్లాడుకుని అగ్రిమెంటు



గుంటూరు నగర కార్పొరేషన్ కార్యాలయంలో అధికారం వెలగబెడుతున్న కొంతమంది టౌన్ ప్లానింగ్ అధికారులు యదేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నారు. కమిషనర్ స్థాయి అధికారులు, పాలకవర్గం సక్రమంగా వ్యవహరించకపోవడంతో అధికారులు ఆడిందే ఆటపడిందే ఆట, పాడిందే పాటగా సాగిపోతోంది. దీంతో కోట్లాది రూపాయల కార్పొరేషన్ ఆదాయానికిగండి పడుతోంది. లంచాలకు మరిగిన కొంతమంది సిబ్బంది దరఖాస్తుదారుల ప్లాన్ల వివరాలను చేరవేసి సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. అధికారులతో మాట్లాడి సెటిల్మెంట్ అయ్యాక అగ్రిమెంట్‌లుకుదుర్చుకుంటున్నట్లు విమర్శలు వస్తున్నాయి..

(గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో)

వివరాలు 2లో..



జగనన్న పాలనలో..
## సర్వమత సమానత్వం

- అర్చకులు, పాస్టర్లు, మౌజమ్‌లకు గౌరవ వేతనం
- విజయవాడ దుర్గగుడిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు
- రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజిని

2లో

## గల్లా జయదేవ్ ఎన్నికపై పిటిషన్ డిస్మిస్



వివరాలు 2లో...

## ప్రచార ప్రకటనలకు
### ముందస్తు అనుమతి తప్పనిసరి

ఇందుకోసం జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి ప్రసార మాధ్యమాల్లో ప్రచురితమయ్యే, ప్రసారమయ్యే రాజకీయ 2

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే
## కఠిన చర్యలు



వాలంటీర్లు ప్రచారంలో పాల్గొంటే తొలగింపు 2

రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

## గల్లా జయదేవ్ ఎన్నికపై వేసిన పిటిషన్ డిస్మిస్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : 2019 పార్లమెంట్ ఎన్నికల్లో గుంటూరు పార్లమెంట్ నుంచి తెదేపా అభ్యర్థి గల్లా జయదేవ్ విజయం అయితే ఓటమిపాలైన వైకాపా అభ్యర్థి మోదుగుల వేణుగోపాల్ రెడ్డి గెలుపొందిన జయదేవ్ ఎన్నిక చెల్లదని న్యాయస్థానని అప్పట్లో ఆశ్ర యించారు. విచారణ అనంతరం బుధవారం న్యాయస్థానం మోదుగుల పిటి షన్‌ను కొట్టివేసింది, హైకోర్టు – 2019 ఎన్నికల ఓట్ల లెక్కింపు సమయంలో అక్రమాలు జరిగాయనీ మోదుగుల – ఆరోపించారు,రీ కౌంటింగ్ సరిగా చేయలేదంటూ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి పిటిషన్ –దాఖలు చేశారు, పిటిషన్?పై ఐదేళ్ల నుంచి హైకోర్టులో విచారణ జరిగింది,– మోదుగుల దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన న్యాయస్థానం డిస్మిస్ చేసింది.

# ప్రచార ప్రకటనలకు

## ముందస్తు అనుమతి తప్పనిసరి



ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఒక ప్రకటన లో తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు అనుసరించి జిల్లాస్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కమిటీ ఎలక్ట్రానిక్ మీడి యాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి ఇవ్వడంతో పాటు, చెల్లింపు వార్తలను(పెయిడ్ న్యూస్) ఈ కమిటీ పర్యవేక్షిస్తుందని, మీడియా ఉల్లంఘనలు కూడా గుర్తించి తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. రిజిస్టర్ కాబడిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు గానీ వారి తరఫున ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు అనుమతి పొందుట కోసం నిర్ణీత నమూనాలో ప్రకటన ప్రసారం చేయుటకు 3 రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రిజిస్టర్ కానటువంటి రాజకీయ పార్టీలు, ఇతర వ్యక్తులు వారి ప్రకటన ప్రసారం చేయుటకు 7 రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు అందిన రెండు రోజుల్లోగా జిల్లాస్థాయి ఎంసీఎంసీ కమిటీ అనుమతి మంజూరు చేస్తుందన్నారు. వార్తాపత్రికల్లో పోలింగ్ రోజు పోలింగ్ ముందు రోజు తప్పనిసరిగా ఎంసీఎంసీ నుండి అనుమతి పొంది ప్రకటన ప్రచురించాల్సి ఉంటుందన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి అన్ని రకాల టెలివిజన్ ఛానళ్లు, కేబుల్ నెట్వర్క్ లు, డిజిటల్ డిస్ప్లే లు, మొబైల్ నెట్వర్క్ ల ద్వారా ఎస్ఎంఎస్, వాయిస్ మెసేజ్ లు వస్తాయని, అలాగే సామాజిక మాధ్యమాలైన (సోషల్ మీడియా) ఫేస్బు క్, ట్విట్టర్, యూట్యూబ్ ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, గూగుల్ వెబ్సైట్లు, వికీపీ డియా కూడా ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి వస్తాయని తెలిపారు. అలాగే సినిమా హాళ్లలోనూ, ప్రైవేట్ ఎఫ్ఎం రేడియోలలో, ఎలక్ట్రానిక్ పత్రికల లోను, ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలు కూడా తప్పనిసరిగా ముందస్తు ధ్రువీకరణ పొందాల్సి ఉంటుందన్నారు. అనుమతి పొందిన ఆర్డర్ నంబర్ను సంబంధిత ప్రకటనపై సూచించాల్సి ఉంటుంద న్నారు. ఈ విషయాన్ని అన్ని ప్రసారమాధ్యమాలు గమనించాలని సూచించా రు. ఎంసీఎంసీ అనుమతి లేకుండా చేసే ప్రసారాలు, ప్రకటనలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలుగా పరిగణించి, భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి హెచ్చరించారు.

# అమ్మకంలో 'దళారులదే దందా'

**ఫ్లోర్ల వారీగా రేట్లు కట్టి వ్యాపారం**

**కార్పొరేషన్ అదాయానికి కోట్లలో గండి**

**సహకరిస్తున్న ఉన్నతాధికారులు**

**ప్లాను దరఖాస్తుల సమాచారాన్ని చేరవేస్తున్న సిబ్బంది**

**అధికారులతో మాట్లాడుకుని అగ్రిమెంటు**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు నగరంలో అక్రమ నిర్మాణాల వ్యవహారంలో దళారుల దందా యథేచ్ఛగా సాగిపోతోంది..నగర పాలక సంస్థకు కొత్తగా ప్లాను కోసం ఎవరైనా దరఖాస్తు చేస్తే దాని వివరాలను ఓ ఉన్నతాధికారి సూచన మేరకు ఒకరిద్దరు సిబ్బంది ముందుగానే దళారులకు చేర వేస్తున్నట్లు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది, వారు అక్కడ నుండి దర ఖాస్తుదారుడి వద్దకెళ్లి బేరం పెట్టుకోవడం చకచకా జరిగిపోతున్నాయి. అక్కడ బేరం కుదురుతుందనుకుంటే ఇక్కడ ఉన్నతాధికారులతో చర్చలు జరపడం, నీకింత నాకింత అని చెప్పుకోవడం ఒక పద్ధతి ప్రకారం జరిగిపోతున్నాయి.. ఇటీవల గుంటూరు పశ్చిమ నగరంలో ఒక వాణిజ్య భవన నిర్మాణానికి ఫ్లోర్‌కు 15 లక్షలు డిమాండు చేసినట్లు తెలిసింది. బేరసారాలు పూర్తయిన తరువాత అనుమతి లేకుండా రెండు ఫ్లోర్లు అదనంగా వేసేస్తున్నారు. ఇందులో ఉన్నతాధి కారికి రూ.6 లక్షలు అందినట్లు సమాచారం. ఇలాగే రెడ్డిపాలెం పరిధిలోనూ పలు కట్టడాలు అక్రమంగా వెలుస్తున్నా నగర పాలక సంస్థ అధికారులు అందినంత పుచ్చుకుని చూసీచూడనట్లు వదిలేశారు. ఈ మొత్తం వ్యవహారంలో నగర పాలక సంస్థలో తిష్టవేసిన దళారులు ముఖ్య పాత్ర వహిస్తున్నారు. అస లు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకున్న ప్లానుల వివరాలు బయటకు ఎలా వెళుతు న్నాయి అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉంది. ఈ కోణంలో విచారణ చేయా లని కార్పొరేషన్ కమిషనర్‌ను పలువురు కోరుతున్నారు. ప్రతినెలా నగర పాలక సంస్థ ప్లానింగ్ విభాగం కేంద్రంగా రూ.50 లక్షల వరకూ చేతులు మారుతు న్నాయనే విమర్శలున్నాయి. ఇక్కడ దళారుల బారినపడిన ఒక అధికారి ఇటీ వల తట్టుకోలేక అవమానాలపాల్కె బదిలీ చేయించుకున్నారనే విమర్శలూ ఉన్నాయి. ఇటీవల దళారులకు ప్లానింగ్ అధికారులకు మధ్య లావాదేవీల్లో వచ్చిన తేడాతో స్వల్ప ఘర్షణ కూడా జరిగినట్లు తెలిసింది. దీంతో అక్రమ అవి నీతి వ్యవహారంపై ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ విభా గంలో అవినీతిపై కమిషనర్ పూర్తిస్థాయిలో విచారణ జరిపితే కోట్ల రూపాయల కుంభకోణం బయటపడే అవకాశం ఉందని సమాచారం. దీనివల్ల నగర పాలక సంస్థ ఆదాయము పెరుగుతుందని పలువురు చెబుతున్నారు.

# జగనన్న పాలనలో సర్వమత సమానత్వం



**అర్చకులు, పాస్టర్లు, మౌజమ్‌లకు గౌరవ వేతనం**

**దుర్గగుడిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు**

**రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజిని**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో అన్ని మతాలకు సమాన ఆదరణ లభిస్తోందని, రాజ్యాంగం నిర్దేశించిన విధంగా సర్వమత సమానత్వం పరిఢవిల్లుతోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ గుంటూరు వెస్ట్ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. నగరంలోని 20 వ డివిజన్ సంపత్‌నగర్ రామచంద్రాపురం కాలనీలో రామాలయ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రజిని మాట్లాడుతూ జగనన్న పాలనలో హిందూ మతంలో అర్చకులకు, క్రైస్తవ మతంలో పాస్టర్లకు, ఇస్లాం మతంలో మౌజమ్‌లకు గౌరవ వేతనం ఇస్తున్నారని తెలిపారు. విజయవాడ దుర్గ గుడిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని, చంద్రబాబు హయాంలో కూల్చివేసిన అనేక ఆలయాలను పునర్నిర్మాణం చేశారని చెప్పారు.

నగరంలో చేసిన అభివృద్ధి ప్రతిపక్షాలకు కనపడదం లేదా?

నగరంలో సంపత్ నగర్, ఆర్.అగ్రహారంలో పలు ప్రధాన రహదారులను విస్తరించి, అత్యంత నాణ్యతతో నిర్మాణం చేశామని, వీటితో పాటు పశ్చిమ నియోజకవర్గంలో బ్రాడీపేట, కోబాల్ట్‌పేట, పట్టాభిపురం తదితర ప్రాంతాల్లో పలు ప్రధాన రహదారులను నిర్మాణం చేశామన్నారు. ప్రతిపక్షాలు అభివృద్ధి లేదంటూ దుష్ప్రచారం చేస్తున్నాయని, కాని తమ హయాంలో చేసిన అభివృద్ధి కళ్లుండీ చూడలేని ప్రతిపక్షాలకు కనపడకపోయినా, నగర ప్రజలకు కళ్లెదుట కనపడుతోందన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలు చైతన్యవం తులని, రాబోయే ఎన్నికల్లో విజ్ఞతతో వ్యవహరిస్తారని ఆశిస్తున్నానని చెప్పారు. తనకు అవకాశం కల్పిస్తే గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. తనను ఆశీర్వదించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. తొలుత ఆలయ నిర్మాణ కమిటీ తరఫున మంత్రి రజినిని శాలువాతో సత్కరించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు కావటి ఉదయచంద్ర విక్రమ్ నాయుడు, 20వ డివిజన్ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కంతేటి శ్యామ్ శేఖర్, ఆలయ కమిటీ ప్రతినిధులు బాలకృష్ణ, వీరయ్య, అప్పారావు, జనార్దన్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించి రాజకీయ పార్టీల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లపై ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకొని తొలగిం చటం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, నగరపాలక సంస్థ కమీషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజాతో కలసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున డా. తాతా సేవా కుమార్ (రాష్ట్ర ఉపాధ్యక్షులు), బహుజన్ సమాజ్ పార్టీ తరపున చిరతనగండ్ల వాసు (గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్ చార్జ్ ), భారతీయ జనతా పార్టీ తరుపున రాచమల్లు భాస్కరరావు, కమ్యూనిస్ట్ పార్టీ ఇండియా (మార్క్సిస్ట్) వై కృష్ణకాంత్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున బిళ్ళా సునీల్ (జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా ఆఫీస్ ఇన్చార్జ్), తెలుగుదేశం పార్టీ తరుపున కంచర్ల శివరా మయ్య (కార్యాలయ కార్యదర్శి) పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన



నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ, అవుట్ సోర్సింగ్, కాంట్రా క్ట్ ఉద్యోగులతో పాటు గౌరవ వేతనాలు తీసుకుంటున్న వాలంటీర్లు ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనరాదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. పొన్నూరు నియోజకవర్గంలో చేబ్రోలు, పెదకాకాని మండలాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వాలంటీర్లను తొలగించేందుకు చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన వాలంటీర్లపై గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవోలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు చర్యలు తీసుకునేలా రిటర్నింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయటం జరిగిందన్నారు. రాజకీయ పార్టీలు బహిరంగ ప్రదేశాలు, ప్రైవేటు స్థలాల్లో జెండాలు, పోస్టర్లు ప్రదర్శనకు నిబంధనల మేరకు అనుమతులు తీసుకోవాలన్నారు. కరపత్రాలు, ఆడియో, వీడియో సందేశాలకు సంబంధించి ముందస్తుగా ఎంసీఎంసీ కమిటీ నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటిస్తూ ప్రచారాలు నిర్వహించుకోవాలన్నారు. ఎన్నికల సంఘం అదేశాల మేరకు జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు పర్యవేక్షణకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఎన్నికల ప్రచారానికి, ఇతర వస్తువులకు ప్రభుత్వం నిర్దేశించిన ధరల వివరాలను రాజకీయపార్టీల ప్రతినిధులకు అందించారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారులైన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీకుమారి, నగరపాలక సంస్థ అదనపు కమిషనరు లక్ష్మీరాజ్యం,ఆర్డీవో పి శ్రీఖర్, ఈఆర్వో డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, గుంటూరు పార్లమెంట్ సహాయక రిటర్నింగ్ అధికారి భీమారావు, ఎలక్షన్ ఎక్స్పెండిచర్ కమిటీ నోడల్ అధికారి శివరామకృష్ణ, ఐటీ నోడల్ అధికారి రఘు, ఏఈఆర్ఓ పాల్గొన్నారు.

# వైసీపీ నుండి టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు



**గన్నవరం, మార్చి 20, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా, గన్నవరం నియోజకవర్గం, బాపులపాడు మండలంలోని ఎ.సీతారామపురం, ఉంగుటూరు మండలంలోని తేలప్రోలు గ్రామాల్లోని స్థానిక టి.డి.పి నాయకులు బుధవారం ఉదయం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు, నూజివీడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొలుసు పార్థసారథి హాజరయ్యారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ త్వరలో జరిగే ఎన్నికల నేపథ్యంలో భవిష్యత్తు కార్యచరణపై కార్యకర్తలకు పలు సలహాలు, సూచనలు చేశారు. టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఎన్నికల ప్రచారంలో జనసైనికులు, బీజేపీ శ్రేణులు సైతం పాల్గొనాలని సూచించారు. అదే విధంగా ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలని తెలిపారు. రాబోయే రోజుల్లో టీడీపీతో కలిసి పని చేస్తోన్న జనసేన, బీజేపీ శ్రేణులకు తగిన గౌరవం ఉంటుందని భరోసా ఇచ్చారు. టీడీపీ-జనసేన-బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలో గన్నవరం నియోజకవర్గానికి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకొచ్చి స్థానిక యువతకు ఉద్యోగాలు, ఉపాది కల్పించేందుకు కృషిచేస్తామని, నియోజకవర్గంలోని పేదలకు 15 వేల ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. 2014-19 మధ్య అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ ని ఒక

### గడపగడపకు శంఖారావం ఉధృతం చేయాలి

### కార్యకర్తలకు యార్లగడ్డ పిలుపు

ఉత్తుంగ తరంగంగా మార్చగలిగారని, రాజధానికి ఒక రూపు కల్పించి పాలనా యంత్రాంగాన్ని గాడిలో పెట్టారని పెట్టుబడులకు మార్గం ఏర్పరచి పరిశ్రమలకు పెద్దపీట వేశారని కొనియాడారు. ఈ సమావేశం అనంతరం తెలుగుదేశం పార్టీలోకి గ్రామ సర్పంచి గణేష్ తో పాటు వేగిరెడ్డి కృష్ణ, కోటని ఈశ్వరరావు, పత్తి లక్ష్మణ్, రెడ్డి కృష్ణం నాయుడు, రెడ్డి అప్పారావు, ఎస్. సత్యనారాయణ, చింతల శ్రీనివాస రావు, సూది పాండురంగారావు, పీ. రాము, రాజనాల రమేష్, దాసరి సురేష్, తం బాల శ్రీనివాస రావు, కేతిరెడ్డి వెంకీ, కేతిరెడ్డి ఆది, చార్లెస్, జీ. సాంబశివరావు, అరుగొల్ల జోజిబాబు, సింగిరెడ్డి చిన్నంనాయుడు, మిరియాల రామానాయుడు, సింహాచలం, బాలాజీ, కే. శ్రీనివాసరావు, రెడ్డి సత్యం, ఎం. వెంకటరమణ, కలపాల బాబూరావు, పులపాక జోజిబాబు, పల్ల పరదేశితో పాటు గ్రామానికి చెందిన 100 మంది యువకులు వైసీపీ నుంచి టీడీపీలో చేరగా యార్లగడ్డ వెంకట్రావు వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని తెలిసి స్థానిక వైసీపీ నాయకులు పోలీసుల సహాయంతో బెదిరించినా లెక్కచేయకుండా యార్లగడ్డ వెంకట్రావుకు అండగా ఉంటూ ఆయనతో కలసి పనిచేయాలనే సంకల్పంతో తెదేపా పార్టీలో చేరిన నాయకులను, కార్యకర్తలను యార్లగడ్డ అభినందిం చారు. ఈ కార్యక్రమంలో జనసేన గననవరం నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, బాపులపాడు మండల పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, పుట్టా సురేష్, గుండపనేని ఉమా వరప్రసాద్, మూల్పూరి సాయి కళ్యాణి, వేగిరెడ్డి పాపారావు, వేములపల్లి శ్రీనివాసరావు స్థానిక టి.డి.పి నాయకులు నక్కా నాగరాజు, సూరా పల్లి సూర్యనారాయణ, వెంకట రెడ్డి, చిటికెల జయలక్ష్మి, గుల్లపల్లి సందీప్, నిమ్మకూరి మహేష్, గుడ్డేటి శ్యామ్, కుందేటి చంద్రశేఖర్, మండాది రవీంద్ర, సర్నాల బాలాజీ, కొసరాజు సాయి, మేడేపల్లి రమ, కోనేరు సందీప్, బోడపాటి రవికుమార్, మండవ రమ్యకృష్ణ, పరచూరి నరేష్, వడ్డి నాగేశ్వరరావు, యన మదల సుధాకర్, చలసాని శ్రీనివాసరావు, వేగే కృష్ణారావు, కొమ్మర్తి సాయి, టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవగాహన కార్యక్రమం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక గవర్నమెంట్ జనరల్ హాస్పటల్లో గల ఆర్బీయస్కే ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దంత వైద్యులు డా.శ్రీజ మాట్లాడుతూ నోటి ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పిల్లల తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి సూపరిటెండెంట్ డా.రమేష్, ఆర్ యం ఓ డా.నిరంజన్, పిల్లల వైద్యులు డా.హారిక, దంత వైద్యులు డా. కిరణ్మయి, డా. నవ్య, ఆర్బీయస్కే జిల్లాధికారి డా. హిమబిందు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## దివిసీమ వాసులే ముగ్గురు

## అసెంబ్లీకి ఒకరు పార్లమెంట్‌కి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ సివారు బందలాయిచెరువుకు చెందిన నలుగురు వ్యక్తులు అసెంబ్లీ, పార్లమెంట్‌కు పోటీ పడుతున్నారు. మచిలీపట్నం పార్లమెంటు సభ్యులుగా ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్‌రావు, అవనిగడ్డ అసెంబ్లీకి సిట్టింగ్ ఎం.ఎల్.ఎ సింహాద్రి రమేష్‌బాబు, సత్తినపల్లి అసెంబ్లీకి అంబటి రాంబాబు, పొన్నూరు అసెంబ్లీకి అంబటి మురళి పోటీలో ఉన్నారు. వీరిలో ప్రస్తుతం సత్తినపల్లి ఎం.ఎల్.ఎ గా అంబటి రాంబాబు, అవనిగడ్డ ఎం.ఎల్.ఎ గా సింహాద్రి రమేష్ బాబులు విజయం సాధించి ఉండగా, అంబటి రాంబాబు సొదరుడు అంబటి మురళి, దివంగత మాజీ మంత్రి సింహాద్రి సత్యనారాయణరావు తనయుడు డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావులు మొదటి సారిగా రాజకీయాల్లోకి వచ్చి పోటీ పడుతున్నారు. వీరి నలుగురిది కూడా అవనిగడ్డ అసెంబ్లీలోని అవనిగడ్డ సివారు బందలాయిచెరువుకు చెందిన వ్యక్తులు కావడం విశేషం.

# వందమంది అనుచరులతో పిల్లి మురళి టీడీపీ తీర్థం

**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** సింగ్ నగర్ సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయములో బుధవారం కాంగ్రెస్ పార్టీ నగర మాజీ ఉపాధ్యక్షుడు పిల్లి మురళి వందమంది అనుచరులతో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పోలీస్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ,జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి బోండా ఉమామహేశ్వరరావు పిల్లి మురళికి కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బోండా ఉమా మాట్లాడుతూ ఒక్క ఛాన్సు అని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి, అన్ని వ్యవస్థలను,అన్ని కులాలను,మతాలను పట్టించుకోకుండా,నియంతల వ్యవహరిస్తున్నారని, ప్రజలందరూ ముక్తకంఠంతో తెలుగుదేశం పార్టీని ఆహ్వానిస్తున్నారని, చంద్రబాబు నాయుడు పరిపాలన ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తున్నారని తెలిపారు. స్వతంత్రం వచ్చినాక ఇలాంటి ముఖ్యమంత్రిని ప్రజలు ఎప్పుడూ చూడలేదని,ఏ హామీలు నెరవేర్చారని ప్రజల్లోకి తిరుగుతారని జగన్ మోహన్ రెడ్డిని ప్రశ్నించారు. ప్రజల్లోకి వెళ్లే అర్హత ఒక్క తెలుగుదేశం పార్టీకే ఉందని, 2014 19 మధ్య కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నీ నెరవేర్చామని, జగన్మోహన్ రెడ్డి ఒక్క ఛాన్స్ అని నమ్మి ప్రజలు దారుణంగా మోసపోయారని విమర్శించారు. సంక్షేమం అభివృద్ధి సమపాలలో ఇచ్చి అభివృద్ధి చేసే శక్తి ఒక చంద్రబాబు నాయుడుకే ఉందని,దానివల్లే ఈరోజు సమాజంలోని మేధావులు విద్యార్థులు అనేక పార్టీలకి చెందిన వారు ఆలోచించి చంద్రబాబునా



యుడుకి మద్దతు తెలుపుతు న్నారని తెలిపారు. పిల్లి మురళి మాట్లాడుతూ బీసీల సంక్షేమం ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యమని తెలుసుకొని, తెలుగుదేశం పార్టీలోకి చేరానని తెలిపారు. త్వరలో సెంట్రల్ నియోజకవర్గంలో ముది రాజుల ఆత్మీయ సమావేశం నిర్వహించి, కూటమి అభ్యర్థులకు మద్దతు తెలుపుతామని తెలిపారు. ఈ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు పాలన మళ్లీ రావాలని, ఈ రాష్ట్రం గాటిలో పడాలంటే చంద్రబాబు అనుభవం అవసరం అని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త బొలిశెట్టి వంశీకృష్ణ, ఘంటా కృష్ణ మోహన్, సింగం వెంకన్న, పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



### ఎమ్మెల్సీ అరుణ్‌కు వైసీపీ నాయకుల కృతజ్ఞతలు

**నందిగామ, మార్చి 20, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ని ఎన్.టి.ఆర్. జిల్లా పార్టీ ఎస్సీ సెల్ సెక్రటరీగా నియమితులైన దొంతిమాల చంద్రశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన బొల్లా మేరీ కుమారి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి తమ నియామకానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్సీని శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన మేలును.. క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తూ మరోసారి జగనన్న ను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజేయాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ, వైసీపీ ప్రభుత్వాల పాలనలో

### రాష్ట్రం అధోగతిపాలు



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవనం మచిలీపట్నంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ గత పదేళ్లలో తెలుగుదేశం వైసీపీ ప్రభుత్వాల పాలనలో రాష్ట్రం అధోగతి పాలందని ఒక్క పరిశ్రమ గాని రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. క్రితం ఐదేళ్లు తెలుగుదేశం బిజెపితో జట్టు కట్టి కేంద్ర మంత్రి పదవులు అనుభవించి రాష్ట్రానికి ఏమాత్రం న్యాయం చేయలేదని ప్రత్యేక హోదా ఊసే లేదని, ఇప్పటి వైసీపీ ప్రభుత్వం ఇంతమంది ఎంపీలు ఉన్న ప్రత్యేక హోదా గాని మరే ఇతర పోలవరం గాని రాజధాని నిర్మాణానికి గాని ఉత్తరాంధ్ర జిల్లాలకు వెనుకబడిన బుందేలఖండ్ తరహా ప్యాకేజీ కానీ కడప ఉక్కు గాని అడగలేకపోయారని విశాఖ ఉక్కును ఆపలేకపోయారని మండిపడ్డారు. సి ఏ ఏ, ఎన్ ఆర్ సి తరహా ముస్లిం మైనార్టీల వ్యతిరేక చట్టాలను మోడీ ప్రభుత్వం తీసుకొస్తే ఆ బిల్లులను తెలుగుదేశం వైసిపి పోటీపడి మద్దతు ఇచ్చారని ఎద్దేవా చేశారు. మణిపూర్లో క్రిస్టియన్ మైనార్టీలపై దాడులు జరుగుతున్న కనీసం ఆపమని కూడా జగన్మోహన్ రెడ్డి అడగలేక పోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ మతీన్, జిల్లా అధికార ప్రతినిధి దీపిక గునుకుల జిల్లా ప్రధాన కార్యదర్శి కొడమంచలి చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గం రజియా సుల్తానా, పేరు శెట్టి నాగరాజు, చిలుకోటి ప్రసాద్, మహమ్మద్ ఆరిఫ్, గౌస్ మొహియుద్దీన్, హైదర్ అఖ్తర్ నూరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### బచ్చుల అర్జునుడు ప్రథమ వర్ధంతి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని కొల్లు రవీంద్ర, బండిరామకృష్ణ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయాలకు పెట్టింది పేరుగా బచ్చుల అర్జునుడు రాజకీయ ప్రస్థానం కొనసాగిందని వారు లేని లోటు పార్టీకి తీరనిదన్నారు. జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ మాట్లాడుతూ రాజకీయాల్లో మచ్చ లేనటు వంటి జీవితాన్ని గడిపిన బచ్చుల అర్జునుడు ప్రతి ఒక్కరికి ఆదర్శమని వారి లేని లోటు కుటుంబానికే కాకుండా సమాజానికి తీరనిదని కీర్తిశేషులు అన్న పదానికి నిర్వచనం బచ్చుల అర్జునుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ మరకాని పరబ్రహ్మం, కార్పొరేటర్ దేవరపల్లి అనిత, కార్పొరేటర్ సమత కీర్తి,జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు, జనసేన టిడిపి నాయకులు కొట్టె వెంకట్రావు, చౌదరి,పివిఫణి కుమార్, గోకుల్, శివ, మహేష్, ఆరేపుసాయి, విద్యాసాగర్ బచ్చుల అర్జునుడు కుటుంబ సభ్యులు అభిమానులు పాల్గొన్నారు.



## వైభవంగా సత్యదేవుని వ్రతాలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సత్యదేవుని వ్రతాలను వైభవంగా నిర్వహించారు. లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయ ఆవరణలో సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు వైభవంగా జరిగాయి. పాల్గుణ శుద్ధ ఏకాదశి పర్వది నాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ వ్రతాల్లో 30 మందికి పైగా దంపతులు పాల్గొని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆగమ పండితులు దివి నరసిం హామూర్తి వైకాశా ఆగమ శాస్త్ర ప్రకారం వ్రతాలు నిర్వహించి వ్రత ప్రాము ఖ్యతను కథ రూపంలో వివరించారు. వ్రతాల్లో పాల్గొన్న భక్తులకు ఉచితంగా ఆలయ ధర్మకర్త పోతరాజు భాస్కరరావు దంపతులు పూజా సామాగ్రిని అందచేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## పొరపాటున అల్తాఫ్ రజా పేరు ప్రచురితమైనందుకు చింతిస్తున్నాను

**ముజావారుల కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ అన్సారీ**



విజయవాడ, మార్చి 20, మేజర్ న్యూస్ : ముజావారుల కమిటీలో జరిగిన అవకతవకలపై విచారణ చేప ట్టాలంటూ ఈ నెల 16వ తేదీన ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో కమిటీ అధ్యక్షుని పేరు సయ్యద్ అల్తాఫ్ అని తాను ప్రస్తావిస్తే వార్తా పత్రికలలో పొరపాటుగా అల్తాఫ్ రజా అని ప్రచురితమైందని ముజావారుల కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ అన్సారీ తెలిపారు. ఈ మేరకు గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో బుధవారం మీడియాతో మాట్లాడుతూ మా కమిటీతో సంబంధంలేని అల్తాఫ్ రజా పేరు ప్రచురితమవ్వడం బాధాకర మని అందుకు చింతిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉపవాస దినములు జరు గుతున్న నేపథ్యంలో సమస్యను రంజాన్ పండుగ తరువాత సభ్యులందరూ సమావేశమై శాంతియుతంగా పరిష్కరించుకుందామని తమ కమిటీ మాజీ అధ్యక్షుడు సయ్యద్ అల్తాఫ్(న్యాయవాది, వించిపేట, విజయవాడ) చెప్పడం సంతోషదాయకమని అన్సారీ తెలిపారు.

## వైభవంగా శ్రీ గోదా కృష్ణమూర్తి దివ్య కళ్యాణం



నందిగామ, మార్చి 20, మేజర్ న్యూస్: పట్టణం లో వేంచేసి ఉన్న శ్రీ సీతారామాంజనేయ స్వా మి దేవాలయంలో 71 శ్రీరామ కోటి మహోత్స వాలు ఘనంగా నిర్వహి స్తున్నారు. వాళ్లలో భా గంగా ఐదో రోజు బుధ వారం ఆలయ ఈవో వాసిరెడ్డి భూపాల్, సీతారామ నామ సంకీర్తన సంఘం అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు పోరేపల్లి సాయిబాబు, దుద్దు నాగేశ్వరరావు, పులిపాటి శ్రీని వాసరావు సంఘ సభ్యుల పర్యవేక్షణలో ఆలయ అర్చక స్వాములు దివి రత్న మాచార్యులు, ఆదోక్షజాచార్యులు వేదమంత్రొచారణ నడుమ ఆలయంలో నీ పూలతో అలంకరించిన కళ్యాణ వేదికపై శ్రీ గోదా శ్రీకృష్ణ మూర్తి దివ్య కళ్యా ణం వైఖానస సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించారు. హరినామ సంకీర్తన నడుమ స్వామి వారి దివ్య కళ్యాణాన్ని భక్తులు తిలకిం చారు. ఆల యంలో శ్రీ గోదా శ్రీకృష్ణమూర్తి ప్రత్యేక అలంకరణ అందరిని ఆ కట్టు కుంది. పలు ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



# ఎన్నికల కోడ్‌ను పూర్తిస్థాయిలో అమలు చేస్తాం








**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఎన్నికల కోడ్‌ను పూర్తి స్థాయిలో అమలు చేసి తీరుతామని పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 16 వ తేది నుండి దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలు కావడంతో పంచా యితీ పరిధిలో ఉన్న ఫ్లెక్సీలు, పార్టీ జెండాలు తొలగించి పార్టీ దిమ్మలకు తెల్ల రంగు వేసి రాజకీయ నాయకులు విగ్రహాలకు ముసుగులు వేశారు. వీటితో పాటు గతంలో పార్టీల పేరు మీద, వ్యక్తుల పేరుపైన బెంచీలను, పలు ప్రాం తాల్లో ఏర్పాటు చేయగా వాటి పైన కూడా తెల్ల రంగులు వేశారు. ఇటీవల ప్రారంభోత్సవాల సందర్భంగా శిలాఫలకాలను రాజకీయ నాయకులు ఆవిష్కరించడంతో అటువంటి శిలాఫలకాలపై ఉన్న పేర్లను మూసివేస్తూ పేపర్లను అంటించడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. పంచాయితీతో పాటు మండలం, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కూడా ఇదే విధంగా అమలు చేసేందుకు ఎన్నికల అధికారులు పూర్తి స్థాయిలో నిమగ్నమైయ్యారు. ప్రధాన రహదారితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సైతం సందుల్లో ఉన్న ఫ్లెక్సీలను, పలు పార్టీల జెండాలను కూడా తొలగిస్తూ శిలాఫలకాలను మూసివేస్తూ, రాజకీయ నాయకులు విగ్రహాలకు ముసుగులు వేస్తున్నారు.

ఈ ముసుగులు వేసే కార్యక్రమంలో నాగాయలంక మండలంలో అంబేద్కర్ విగ్రహానికి కూడా ముసుగు వేయడంతో ఎస్.సి, ఎస్.టి, పలు సంఘాలు ఆందోళన చేపట్టడంతో వెంటనే అధికారులు అప్రమత్తమై ముసుగును తొలగించి పంచాయితీ సిబ్బంది పొరపాటున ముసుగు వేశారని సద్దిచెప్పడం జరిగింది. ఎన్నికల అధికారులు మాత్రం ఎన్నికల కోడ్‌ను నూటికి నూరు శాతం అమలు చేసి తీరుతామని ఆ దిశగానే విధులు నిర్వహిస్తున్నారు.

# పేర్ని కృష్ణమూర్తి సమక్షంలో టీడీపీ నుండి వైసీపీలోకి భారీగా చేరికలు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం మండలం సుల్తానగరంలో టీడీపీ నుండి సుమారు 30 కుటుంబాలు వైసీపీలో చేరాయి. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన, ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్టాలను తమ కష్టంగా భావించి తమ సమస్యలను తీర్చే పేర్ని కృష్ణమూర్తి పై నమ్మకం కలగడంతో వైసీపీలో చేరామని పార్టీలో చేరిన చిట్టిబొమ్మ బుజ్జి, ముఠాల ప్రసాద్(మాజీ ఎంపిటిసి), అల్లూరి ఫణి, జోగి శివ ప్రసాద్, మోతుకూరి దేవ, కొనకళ్ళ రోహిత్, చిట్టిబొమ్మ నాగబాబు, ఎర్రంశెట్టి వెంకటేశ్వరరావు వారి కుమారుడు, ఈదే రేణుకారావు (బాబీ), రాజులపాటి సూర్య, ఉనుపూరి రామారావు, మల్లెల కొండలరావు, యడ్లపల్లి నాగరాజు, శొంఠాని రాజారావు, బెల్లంకొండ రాంబాబు, మోదుగుమూడి మాణిక్యం, ముఠాల తేజ, యడ్లపల్లి చింతయ్య, కొవ్వాకుల నాగరాజు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా టీడీపీ జెండా మోస్తున్నాము అయినా తమకు ఒక ఇంటి పట్టా కూడా రాలేదు, ఒక్క సంక్షేమ పథకం అందలేదు ఇంటి పట్టా కోసం కొల్లు రవీంద్ర ఇంటి చుట్టూ తిరిగిన ఎక్కడ నుండి తీసుకొచ్చి మీకు ఇంటి పట్టా ఇవ్వాలని సమాధానం ఇచ్చారు కానీ ఈరోజు వైసీపీ జగన్ పాలనలో వాలంటీర్ మా ఇంటికి వచ్చి మాకు ఇంటి పట్టా ఇవ్వడమే కాకుండా ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. ఈ



కార్యక్రమంలో మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, రూరల్ కన్వీనర్లు శొంఠి ఫరీద్, వాలిశెట్టి రవి శంకర్, మాజీ జడ్పీటీసీ సభ్యులు, వైసీపీ రూరల్ నాయకులు లంకే వెంకటేశ్వరరావు, మాజీ అర్బన్ బ్యాంక్ చైర్మన్ బొర్రా విఠల్, మాజీ డిప్యూటీ మేయర్ లంక సూరిబాబు, చిటికిన నాగేశ్వరావు, కార్పొరేటర్లు, సర్పంచ్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోసం చేయడమే టీడీపీ అజెండా...



**కృత్తివెన్ను మార్చి 20 మేజర్ న్యూస్ :** ప్రజలను మోసం చేసేందుకు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు కలిసి గ్రామాల్లోకి వస్తున్నారని వారి మాయ మాటలు నమ్మవద్దని పెడన నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని నిడమర్రు పంచాయతీలో సచివాలయం 2 పరిధిలోని ఒర్లగొందితిప్ప, పెద్ద గొల్లపాలెం నిడమర్రు తదితర గ్రామాలలో కృష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారికతో కలిసి ప్రజా దీవెన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో 650 హామీలు ఇచ్చి ప్రజలను నట్టేట ముంచిన తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలు మరలా ఇప్పుడు కలిసి వస్తున్నారని వారి హామీలను మాటలను నమ్మవద్దని సూచించారు. ప్రజా పరిపాలన పై వారికి శ్రద్ధ లేదని దోచుకో దాచుకో తినుకో అనే పథకాలపైనే వారికి పూర్తి అవగాహన ఉంటుందన్నారు. మాట ఇస్తే మాట కోసం నిలబడే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. నవరత్నాల పథకాలతో ప్రజలకు ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన మహోన్నతమైన వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డిని అన్నారు. పేదలకు పెత్తందారులకు మధ్య జరుగుతున్న ఈ పోరాటంలో జగనన్నను మరలా ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూర్చే విధంగా జగనన్న పాలన కొనసాగుతుందని ప్రతి ఒక్కరూ మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను, ముఖ్యమంత్రిగా జగనన్నను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గడపగడపకు వెళుతూ ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. పల్లిపాలెం పంచాయతీ నుంచి 20 కుటుంబాల వారు, నిడమర్రు పంచాయతీలో 30 మంది తెలుగుదేశం పార్టీ నుంచి వైసిపి పార్టీ లోకి చేరటంతో రాము వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్, జడ్పిటిసి మైల రత్నకుమారి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధర్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పిన్నెంటి మహేష్, వైసిపి మండల కన్వీనర్ వైదాని వెంకటరాజు, సచివాలయాల కన్వీనర్ కొక్కిలిగడ్డ బాపూజీ, స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ జెల్లా భూపతి, సర్పంచులు కొల్లాటి రాజు, నాయకులు చంద్రరావు, భాస్కర్ రావు, వాటాల ఏడుకొండలు, కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ కూనసాని లక్ష్మోజీ, మహిళా కన్వీనర్ జెన్యావుల రూనీ, ఈదా జోజి బాబు, కిషోర్, పట్టపు నాని, పిన్నింటి విశ్వేశ్వరరావు, తమ్ము ఏడుకొండలు, ఆకన సాయి, పులగం రాము, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# జగన్ అరాచక పాలనతో దెబ్బతిన్న ఏపి బ్రాండ్ !



మంగళగిరి మేజర్ న్యూస్ : జగన్ అరాచకపాలన తో ఏపి బ్రాండ్ దెబ్బతిందని, జె-ట్యాక్స్, కక్షపూరిత విధానాల కారణంగా రాష్ట్రానికి ఆదాయం సమకూర్చే అమర్ రాజా వంటి పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలివెళ్లాయని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం కుంచనపల్లి అపర్ణ అపార్ట్ మెంట్ లో బ్రేక్ ఫాస్ట్ విత్ లోకేష్ కార్యక్రమం ద్వారా అక్కడ నివాసితులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ, 2014లో రాష్ట్ర విభజన తర్వాత కనీసం నిలువ నీడకూడా లేని ఏపికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబునాయుడు అహోరాత్రులు శ్రమించి గుజరాత్, కర్నాటక, మహారాష్ట్ర వంటి అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు ధీటుగా తీర్చిదిద్దారు. ఒక్కఛాన్స్ మాయలో పడి జగన్ ను గెలిపించినం దుకు నేడు 5కోట్లమంది ప్రజలు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. 2019లో ప్రజావేదిక కూల్చివేతతో ప్రారంభమైన విధ్వంసం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. జగన్ దెబ్బకు ఏపిలో తప్ప వెనుకబడిన రాష్ట్రాలకైనా వెళతా మనే పరిస్థితికి పారిశ్రామిక వేత్తలు వచ్చారు. దేశంలో వ్యాక్సిన్ తయారీలో అగ్రగామి సంస్థగా ఉన్న భారత్ బయోటెక్ ఒరిస్సాలో తమ యూనిట్ ను ఏర్పాటుచేసింది. రాష్ట్రఖజానాకు అత్యధికంగా పన్నుల రూపంలో ఆదాయం సమకూర్చే అమర్ రాజాను వేధించడంతో తెలంగాణాకు వెళ్లి యూనిట్ స్థాపించారు. దీనివల్ల అంతిమంగా నష్టపోయింది ఏపిలోని చదువుకున్న నిరుద్యోగ యువత. రాష్ట్రప్రజలు ఆలోచించి ఈ అరాచక విధానాలకు ఓటుద్వారా చెక్ పెట్టాల్సిన ఆవశ్యకత ఉంది. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని ప్రతిజిల్లాకు ఒక్కో ఫోకస్ సెక్టార్ ను ఏర్పాటుచేసి ప్రణాళికా బద్దంగా అభివృద్ధి చేసేందుకు కృషిచేశారు. అనంతపురంలో ఆటోమొబైల్, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, కర్నూలులో సోలార్ ఎనర్జీ, విశాఖలో ఐటి, గోదావరి జిల్లాల్లో ఆక్వా, పామాయిల్.. ఇలా ప్రతిజిల్లాకు అక్కడ ఉన్న వనరులను గుర్తించి పరిశ్రమలను ప్రోత్సహించారు. ఫలితంగా చంద్రబాబు హయాంలో 40వేల పరిశ్రమలు, 6లక్షల ఉద్యోగాలు వచ్చాయని జగన్ ప్రభుత్వమే చెప్పింది. సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యత నిస్తూ ముందుకు నడిపించాలన్నది టిడిపి విధానం. అభివృద్ధి చేయకుండా ఎడాపెడా అప్పులు చేయడంవల్ల ఆ భారం రాష్ట్ర ప్రజలంతా మోయాల్సి వస్తుంది. ఇప్పుడు ఏపిలో జరుగుతున్నది ఇదే. సంక్షోభాలను సవాల్ గా స్వీకరించి అభివృద్ధికి బాటలు వేయడం చంద్రబాబు గారికి వెన్నతోపెట్టిన విద్య. 1995. 2014లో కూడా గడ్డు పరిస్థితుల్లోనే రాష్ట్రపగ్గాలు చేపట్టిన చంద్రబాబునాయుడు నిరంతర అవిశ్రాంతంగా శ్రమించి రాష్ట్రాన్ని అభివృద్ధి పట్టాలెక్కించారు. జగన్ పాలనలో అస్తవ్యస్తంగా మారిన రాష్ట్రాన్ని ఎన్నికలయ్యాక చంద్రబాబునాయుడు ఖచ్చితంగా గాడిలో పెడతారు. రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమైంది, వారు పనిచేసే ఆఫీసుల్లో సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములైన ఉద్యోగులను కూడా దొంగలుగా చిత్రీకరించి వేధింపులకు గురిచేశారు. పదవీవిరమణ చేసినవారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు పూర్తి సౌకర్యాలతో సొంత భవనాలు నిర్మిస్తామని యువనేత లోకేష్ తెలిపారు. ఆయనతోపాటు పలువురు టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 31న రాష్ట్ర స్థాయి బ్రాహ్మణ సమ్మేళనం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ముఖ్యమంత్రి వైయస్ జగన్ తమకు చేసిన మేలు, తద్వారా తాము పొందిన ప్రయోజనాన్ని నిజమైన బ్రాహ్మణులెవరూ ఎన్నటికీ మరువరని గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి) స్పష్టం చేశారు. వైయస్ జగన్‌కు బాహాటంగా మద్దతు ప్రకటించి ఆయనను మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకునేలా కృషి చేయడం ద్వారా ఈ వాస్తవాన్ని లోకానికి చాటి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని వారు అభిప్రాయపడ్డారు. ఈనెల 31వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర స్థాయి బ్రాహ్మణుల సమావేశం జరుగనున్న నేపథ్యంలో బుధవారం గుంటూరులో బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు భేటీ అయ్యారు. సదరు సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా బందా రవీంద్రనాథ్ మాట్లాడుతూ, గత పాలకులెవరూ చేయని విధంగా ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో తమ జాతికి సీఎం జగన్ తగిన ప్రాధాన్యత కల్పించినట్లు వెల్లడించారు. వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా పాలనాపగ్గాలు చేపట్టిన నాటి నుంచి బ్రాహ్మణుల సంక్షేమంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు చెప్పారు. అందులో భాగంగానే బ్రాహ్మణ కార్పొరేషన్‌కు 300 కోట్లు కేటాయించి పూర్తి స్థాయిలో బలోపేతం చేసినట్లు తెలిపారు. కోవిడ్ కల్లోల సమయంలో అర్చకులందరికీ తలా 5వేల రూపాయలు కేటాయించి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడమే కాక దేవాలయాల్లో ధూపదీప నైవేద్యాలకు ప్రత్యేకంగా 234 కోట్లు కేటాయించి ఆలయాలకు పూర్వ వైభవం తెచ్చేందుకు ఆయన కృషి చేసినట్లు చెప్పారు. ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి) మాట్లాడుతూ, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి ఆలయ, అర్చక వ్యవస్థల మేలు కోసం కృషి చేస్తే... దానికి కొనసాగింపుగా వైయస్ జగన్ వారికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించి బ్రాహ్మణ జాతి అభివృద్ధికి విశేషంగా పాటుపడ్డారని తెలిపారు. అంతేకాక పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అర్చకులకు వంశపారంపర్య హక్కు కల్పించడమే కాక అసలు పదవీ విరమణ అన్న ప్రసక్తే లేకుండా చేసి బ్రాహ్మణుల దశాబ్దాల కలను సాకారం చేసిన ఏకైక నాయకుడుగా జగన్‌ను కొనియాడారు. బ్రాహ్మణ జాతి మేలు కోసం ఎంతో కృషి చేసిన వైయస్ జగన్ మరో 30 ఏళ్ళ పాటు ముఖ్యమంత్రిగా కొనసాగేలా మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని బందా రవీంద్రనాథ్, ఆచారి సంయుక్తంగా కోరారు. 31వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే రాష్ట్ర స్థాయి బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరై ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో నందిరాజు మీనాక్షి, కప్పగంతుల ఆదిలక్ష్మి, నిమ్మరాజు శారదాలక్ష్మి, వలివేటి వెంకటరమణ, కంతేటి శ్యామ్, రావినూతల హరిప్రసాద్, రాళ్ళబండి చందు, బడేకర్ నాగరాజు, మన్నేపల్లి హనుమంతరావు, యల్లాప్రగడ సుధ తదితరులు పాల్గొన్నారు.

# 10 రోజుల్లో ముగియనున్న వడ్డీ రాయితీ గడువు - .కమిషనర్ కీర్తి చేకూరి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం పన్ను బకాయి అంతా ఏక మొత్తంగా చెల్లించిన వారికి కల్పించిన వడ్డీ రాయితీ గడువు మరో 10 రోజులు మాత్రమే ఉన్నందున పన్ను బకాయిదార్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటన ద్వారా కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పన్ను బకాయి అంతా ఏక మొత్తంగా చెల్లించిన వారికి వడ్డీ రాయితీ ప్రకటించిందని, నగర పజలు ఈ నెలాఖరులోపు తమ ఆస్తి, ఖాళీ స్థల పన్నులు పూర్తిగా చెల్లించి వడ్డీ రాయితిని పొందాలని తెలిపారు. నగరంలో ఇంకా షుమారు రూ.65 కోట్లు పన్ను బకాయి ఉన్నదని, వార్డ్ సచివాలయాల వారిగా అడ్మిన్ కార్యదర్శులు పన్ను బకాయిదార్లకు పన్ను చెల్లింపుపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఏప్రిల్ 1 నుండి పన్ను పై వడ్డీ యథావిధిగా ఉంటుందన్నారు. పన్నుపై వడ్డీ రాయితీ పొందేందుకు 10 రోజులే గడువు ఉన్నందున సెలవు రోజుల్లో కూడా జిఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయాల్లోని క్యాష్ కౌంటర్లతో పాటుగా, భారత్ పేటలోని 140, పెద్ద పలకలూరు రోడ్ లోని 106, వసంతరాయపురం మెయిన్ రోడ్ లోని 148 వార్డ్ సచివాలయాల్లోని క్యాష్ కౌంటర్లు యధావిధిగా పనిచేస్తాయన్నారు. కావున నగర పాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలం పన్ను, నీటి మీటర్ చార్జీలు, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## గుంటూరు పశ్చిమ తెదేపా అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి గెలుపుకు కృషి చేద్దాం

గుంటూరు మార్చి 20 (ఆశాజ్యోతి విలేకరి) : తెలుగుయువత విభాగం సైనికుల మాదిరిగా నిర్విరామ కృషితో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం తెదేపా అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి భారీ మెజారిటీతో గెలిపిద్దామని గుంటూరు జిల్లాసీటును చారిత్రక విజయాన్ని అందిస్తాం అని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ తెలిపారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ గుంటూరు పశ్చిమ టిడిపి జనసేన బిజెపి అభ్యర్థిగా ప్రకటించబడిన పిడుగురాళ్ల (గల్లా) మాధవి గారి గుంటూరు పశ్చిమ ఎన్నికల కార్యాలయం జెటి రోడ్డు నందు ప్రారంభోత్సవం సందర్భముగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి మాధవి విజయాన్ని కాంక్షిస్తూ సైకిల్ గుర్తుతో కూడిన జ్ఞాపికను అందజేశారు. ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ అభ్యర్థి విజయంతో పాటు పార్లమెంటు పరిధిలోని ఎంపి పెమ్మసాని మరియు ఏడుగురు అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని సాయి కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్,జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి మన్నెం శ్రీనివాసరావు,గుంటూరు పశ్చిమ తెలుగుయువత ప్రధాన కార్యదర్శులు పూసల శ్రీనివాస్,షేక్ ఇమ్రాన్,ఉపాధ్యక్షులు పప్పుల రాంబాబు,కార్యనిర్వాహక కార్యదర్శి కోలా మల్లికార్జునరావు, తెలుగుయువత నాయకులు చిక్కాల శివరామకృష్ణ, శేషాద్రి సాంబశివరావు, బుల్లా కుమార్ బాబు, సన్నపు ఆదిత్యరెడ్డి,కళ్యాణ్, శ్రీధర్ తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కనుల పండుగగా శ్రీ పానకాల లక్ష్మీనరసింహ స్వామి వారి ముత్యాల పందిరి వాహన ఉత్సవం

మంగళగిరి మేజర్ న్యూస్ : మంగళగిరి పానకాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారు ముత్యాల పందిరి వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. శాశ్వత ఉత్సవ కైంకర్య పరులుగా విజయవాడకు చెందిన పారిశ్రామికవేత్త ఉపేంద్ర వర్మ వ్యవహరించారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాల్లో ముత్యాల పందిరి వాహనం గ్రామోత్సవంలో భాగంగా మాడవీధులలో కోలాటం, చండీమేళంతో పాటు ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కళారూపాలు చూపరులను ఆకట్టుకున్నాయి. దేవస్థాన కార్యనిర్వా హణాధికారి అన్నపురెడ్డి రామకోటిరెడ్డి ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ పల్నాడు జిల్లా జెసి



రెంటచింతల మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికల్లో భాగంగా మండలంలోని మంచికల్లు,పాల్వాయి గేటు, రెంటాల, రెంటచింతల, మిట్టగుడిపాడు, గోలి, జెట్టిపాలెం, పశర్లపాడు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల ఏర్పాటును మాచర్ల నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ మండల అధికారులతో కలిసి బుధవారం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 299 పోలింగ్ బూత్ లకు గాను 240 పోలింగ్ బూత్ లు సమస్యాత్మకంగా గుర్తించామన్నారు. సత్రశాలలోని టెయిల్ పాండ్ వద్ద నున్న చెక్ పోస్ట్ ను ఆయన తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు చేశారు.వాహనాల తనిఖీ, తనిఖీ సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కి వ్యతిరేకంగా లభించిన డబ్బులు,సామగ్రి స్వాధీనం చేసుకునే విధానాన్ని గురించి వారికి వివరించి,ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు.మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను విధిగా ఎప్పటికప్పుడు తనిఖీ చేసి సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మారుమూల గ్రామాల్లో ఓటింగ్ శాతం పెరిగేలా ఓటర్లను చైతన్యం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీస వసతులు కల్పించాలని,వెబ్ కాస్టింగ్ చేయాలని,విధిగా పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని,వృద్ధులు,దివ్యాంగుల కోసం ర్యాంపులు ఏర్పాటు చేసి ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ర్యాలీలు,సభలు,సమావేశాలకు అనుమతి తప్పనిసరి అని, అభ్యర్థుల ప్రచారాన్ని పరిశీలించేందుకు సంబంధిత అధికారులను నియమించామని,ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించొద్దని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలన్నారు.పరిశీలనలో ఆయన వెంట తహసీల్దార్ రామ్మోహన్ రావు, ఎంపీడీవో శంకర్రావు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి పాపయ్య, ఆర్ ఐ కాంతారావు, ఎస్సై కేవీ నారాయణరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి బ్రహ్మారెడ్డి, పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగేశ్వరరావు లేనిలోటు పార్టీకి తీరనిది



గుంటూరు, మేజర్ న్యూస్ : బుధవారం గుండెపోటుతో మరణించిన టీడీపీ జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు కి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర కార్యాలయంలో టీడీపీ నేతలు బుధవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ.... టిడిపి సీనియర్ నాయకులు, నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ మాజీ చైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరరావు హఠాన్మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు. పార్టీలో క్రియాశీల కార్యకర్తగా, నాయకుడిగా బడుగు బలహీన వర్గాల గొంతుకను బలంగా వినిపించారు.. నాగేశ్వరరావు సేవలను గుర్తించి పార్టీలో ముఖ్యమైన జాతీయ క్రమశిక్షణా సంఘం సభ్యులు పదవిని చంద్రబాబు ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పుటూరి పేరయ్య, కార్పొరేటర్ ఈరంటి వర ప్రసాద్, రుస్తుంబాబు, నాగూర్,నేపాక పద్మ పోపూరి నరేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా .శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవ వేడుకలు



దుగ్గిరాల ,మేజర్ న్యూస్ : దుగ్గిరాల రైలుపేట మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు .ఈనెల 16 నుంచి 20 వరకు దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను లో భాగంగా గత మూడు రోజులు పాటు దేవస్థానం ప్రాంగణంలో సుప్రభాత సేవ శ్రీవారి అర్చన యజ్ఞము నీరాజనం మంత్రపుష్ప తీర్థ గోష్టి పారాయణం అంటే కార్యక్రమాలను నిర్వహించారు. చివరి రోజైన బుధవారం స్వామివారికి పూలంగి. సేవ నిత్య హవనము పూర్ణాహుతితో ప్రారంభించి అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు మహిళలు భక్తులుపాల్గొన్నారు. సాయంత్రం గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు. మహిళలు ప్రజలు భక్తులు పాల్గొన్నారు. ఖమ్మం పార్టీ నరేంద్ర కుమార్.

## ధైర్యలక్ష్మి అమ్మవారి కళ్యాణం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక అరండల్‌పేట అష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ 29వ వార్షిక బ్రహ్మోత్సవముల భాగంగా బుధవారం ధైర్యలక్ష్మి నారాయణుల కళ్యాణం వైభవంగా జరిగింది. అమ్మవారి మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణ, కుంకుమ పూజలు జరిగాయి. శ్రీచక్ర అభిషేకం, లలితా సహస్రనామ పారాయణం, వేదపండితల ఆధ్వర్యంలో ధైర్యలక్ష్మీనారాయణుల ఉత్సవమూర్తులకు దంపతులచే కళ్యాణం నిర్వహించారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు మర్రిపాటి ప్రసాద్ పర్యవేక్షించారు.

# మంగళగిరిలో చేనేతకు పూర్వవైభవం తీసుకొస్తా..!



మంగళగిరి మేజర్ న్యూస్ : మంగళగిరి నియోజక వర్గంలో చేనేతకు పూర్వవైభవం తీసుకువస్తానని నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లిలోని నివాసం లో చేనేత సొసైటీల ప్రతినిధులతో యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... మంగళగిరి అంటేనే చేనేతకు ప్రసిద్ధి. ఒడిదుడుకుల్లో ఉన్న చేనేత రంగానికి చేయూతనిస్తాం. ఇప్పటికే మంగళగిరిలో వీవర్స్ శాల ఏర్పాటుచేసి ఉపాధి కల్పించడం జరిగింది. టాటా తనేరియాతో ఒప్పందం కుదుర్చుకుని సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించాం. సరికొత్త డిజైన్స్ ను తీసుకురావాల్సిన అవసరం ఉంది. అధికారంలోకి వచ్చాక చేనేతకు సబ్సీడీలు ఇచ్చి ప్రోత్సహిస్తాం. కొత్త మగ్గాలను తీసుకువచ్చి మార్కెట్ సదుపాయాలను పెంచుతాం. కేంద్రంతో మాట్లాడి చేనేత రంగంపై జీఎస్టీ లేకుండా చేస్తాం. చేనేతలను ప్రైవేటు కంపెనీలతో అనుసంధానించి అవకాశాలను విస్తృతపరుస్తాం. ఆప్కోపై ఆధారపడకుండా మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తాం. యువగళం పాదయాత్ర సమయంలో ధర్మవరం, వెంకటగిరిలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూశా. మంగళగిరి నియోజకవర్గంలో చేనేత కార్మికులు పడుతున్న కష్టాల పై నాకు పూర్తి అవగాహన ఉంది. మగ్గాలను అప్ గ్రేడ్ చేసి మెరుగైన కొత్త డిజైన్లు తీసుకువస్తాం. మంగళగిరి పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయ భూమి వివాదాన్ని పరిష్కరిస్తామని తెలిపారు.

**అభివృద్ధిలో వ్యాపారులదీ కీలకపాత్రే**

రాష్ట్రాభివద్ధి, ఉద్యోగాల కల్పనలో వ్యాపారులు, రిటైల్ వ్యాపారలదీ కీలకపాత్రే. మన ప్రభుత్వం వచ్చాక మీరు అడిగినవి చేస్తాను...కానీ ఉద్యోగావకాశాలు కల్పించాలి. కాస్ట్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని తీసుకువస్తామని యువనేత లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో వ్యాపారులతో జరిగిన సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యం. గత ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజలకు సేవ చేయాలన్న కసి, పట్టుదలతోనే మంగళగిరి ప్రజలను అంటిపెట్టుకుని సొంత నిధులతో సేవలందిస్తున్నానని యువనేత లోకేష్ చెప్పారు. అభివృద్ధి చేయాలనే తపన నాలో ఉంది. మంగళగిరిలో పుట్టి పెరగకపోయినా...సొంత ఊరులా భావించే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాను. మంగళగిరి ప్రజలకు శక్తివంచన లేకుండా సేవ చేస్తానన్నారు. ఈ సందర్భంగా వ్యాపారులు మాట్లాడుతూ.... చెత్తపన్ను చెల్లించకపోతే చెత్త తీసుకెళ్లడం లేదని, హోటళ్ల నుండి నెలకు రూ.3వేల చెత్త పన్నులు వసూలు చేస్తున్నారు, దూరప్రాంతాల నుంచి వచ్చే సరుకురవాణా వాహనాల నుంచి ఆశీలు వసూలు చేస్తున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే వ్యాపా రస్తుల పై పన్ను భారం తగ్గిస్తానని లోకేష్ హామీ ఇచ్చారు.

**రోటరీ సామాజిక సేవ ప్రశంసనీయం**

సామాజిక సేవలో రోటరీ క్లబ్ సంస్థ సేవలు ప్రశంసనీయమని యువనేత నారా లోకేష్ కొనియాడారు. ఉండవల్లి నివాసంలో మంగళగిరి, తాడేపల్లి రోటరీ క్లబ్ ప్రతినిధులతో పాటు రెడ్ క్రాస్ ప్రతినిధులతో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ.. 2నెలల్లో ప్రజాప్రభుత్వం వచ్చాక రోటరీలాంటి స్వచ్ఛంద సంస్థల కార్యకలాపాలకు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. క్యాన్సర్ పరీక్షల కోసం స్క్రీనింగ్ నిర్వహించే సమయంలో బస్సు సౌకర్యం కల్పించాలని ప్రతినిధులు కోరగా, బసవతారకం క్యాన్సర్ ట్రస్ట్ నుంచి ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. మంగళగిరి నియోజకవర్గంలో నాలుగేళ్ల పది నెలలుగా నా పనితీరును చూశారు. పేదరికం లేని మంగళగిరిని చూడటమే నా లక్ష్యం. అందరం కలిసి సంకల్పంతో మంగళగిరిని అభివృద్ధి చేద్దాం. నేను, పెమ్మసాని చంద్రశేఖర్ కలిసి డబుల్ ఇంజన్ లా పనిచేస్తాం. భారీ మెజార్టీతో మమ్మల్ని గెలిపించాలని కోరారు. ఈ సమావేశాల్లో గుంటూరు పార్లమెంట్ నాయకులు పెమ్మసాని చంద్రశేఖర్, మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పక్కాగా నిఘా



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఎన్నికల కమిషన్ నిబందనల మేరకు జిల్లాలో ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రాంగణాల్లోని వాణిజ్య స్థలాల్లో ఎటువంటి రాజకీయ ప్రకటనలు, హోర్డింగులు, పోస్టర్లను, బ్యానర్లను అనుమతించబోమని, అనుమతి లేకుండా ఏర్పాటు చేసే సంస్థలు, వ్యక్తులపై,ఏజెన్సీస్ ల పై కూడా పోలీసు కేసులు నమోదు చేయాలని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) అధికారులకు నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్(ఆర్ఓ) కీర్తి చేకూరి స్పష్టం చేశారు. బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుపై మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి), స్టాటిస్టిక్స్ సర్వైలేన్స్ టీం, వీడియోగ్రాఫ్ వ్యూయింగ్ టీం, అకౌంట్స్ ఎక్స్పెండీచర్ టీంలతో ప్రత్యేక సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్, ఆర్ఓ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రాంగణాల్లో రాజకీయ ప్రకటనల ఏర్పాటుకు అవకాశం లేదని, నిబందనలు మీరితే వారి పై పోలీసు కేసులు నమోదుకు చర్యలు తీసుకోవాలని ఎంసిసి టీంకి స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్ధులు ప్రతి కార్యక్రమానికి రిటర్నింగ్ అధికారి నుండి తగిన అనుమతి పొందాల్సిందేనని, అందుకు తగిన విధంగా జిఎంసి ప్రధాన కార్యాలయంలో సువిధ యాప్ సింగిల్ విండో కౌంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రైవేట్ భవనాలలో ఏర్పాటు చేసే హోర్డింగ్స్ కు భవన స్ట్రక్చరల్, స్టెబిలిటి సర్టిఫికెట్ తప్పనిసరన్నారు. నగరపాలక సంస్థ కమర్షియల్ ప్రకటనల స్థలాలు, ప్రైవేట్ ప్రకటనల స్థలాల్లో ఉన్న బోర్డ్ లను అన్ని రాజకీయ పార్టీలకు సమాన ప్రాతిదికన ఇవ్వాలన్న ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు. నగరంలో సిటి బస్ లు, ఆటోలపై రాజకీయ ప్రకటనలు ఉంటె తక్షణం కేసులు నమోదు చేయాలని ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం కి స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు కూడా ఎన్నికల క్రమంలో తాము చేపట్టే ర్యాలీలు, ప్రచార వాహనాలు, డోర్ టు డోర్ క్యాంపెయిన్, లౌడ్ స్పీకర్ల వినియోగం, తాత్కాలిక పార్టీ కార్యాలయాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలుచేయాలని, ఎక్కడా పక్షపాత వైఖరి ప్రదర్శించకూడదని స్పష్టం చేశారు. సమావేశంలో ఏఆర్ఓలు, వివిధ టీం ల అధికారులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో వసతులు పరిశీలించిన జేసి



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టరు రాజకుమారి గణియా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి రిటర్నింగు అధికారి హోదాలో తాడేపల్లి లోని సెక్టారు-4 లోని 10 పోలింగ్ కేంద్రాలను. బుధవారం పరిశీలించారు. దీంతోపాటు మంగళగిరి లోని సెక్టారు-16 లోని 16 పోలింగ్ కేంద్రాలు, సెక్టారు-20 లోని 9 పోలింగ్ కేంద్రాలు కలిపి మొత్తం 35 పోలింగ్ కేంద్రాలను సందర్శించి సదరు పోలింగ్ కేంద్రాలలోని మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రిక్ కనెక్షన్లు, ఫ్యానులు, లైట్లు పనిచేయుచున్నవో లేదో అని పర్యవేక్షించారు. తదుపరి పోలింగ్ కేంద్రంలోకి ఫర్నీచర్, మంచినీటి వసతి, టాయిలెట్లలో మంచినీటి సౌకర్యం, గ్రౌండ్ లెవెలింగ్, క్యూ లైన్ల ఏర్పాట్లను గూర్చి సెక్టారు అధికారులకు సూచనలు చేశారు. అలానే ఎన్నికల ప్రవర్తన నియమావళి ఆచరణ తీరును పర్యవేక్షించినారు. సదరు కార్యక్రమములో సంబంధిత మండల తహశీల్దార్లు , సంబంధిత సెక్టారు అధికారులు పాల్గొన్నారు.

# ఏ తిండే.. నమ్మలేమండి!



**రోడ్డు పక్కన మిర్చీ బండి.. ఫాస్ట్‌ఫుడ్ కేంద్రం.. నక్షత్రాల హెూటల్.. స్థాయి ఏదైనా వాటిలో లభించే ఆహార పదార్థాల్లో ఏదో ఒక రూపం లోకల్తీజరుగుతోందని రాష్ట్ర ఆహార పరిరక్షణ సంస్థ నిర్వహించిన తనిఖీల్లో వెల్లడవుతోంది. వెన్న, నెయ్యి, పాల ఉత్పత్తుల్లో 26 శాతం నాసిరకంగా ఉన్నాయని వెల్లడవుతోంది. తాజాగా హెూటల్ తిండిలో 22% హానికర పదార్థాలు ఉన్నాయని తేల్చారు. దీంతోపాటు పండ్లు, నూనెలు, పప్పుల్లోనూ ప్రమాణాలు లోపభూయిష్టంగా ఉన్నాయి. ఈ విషయం ఆహార పరిరక్షణ నమూనాల్లో వెల్లడైనట్లు చెబుతున్నారు. పేరున్న రెస్టారెంట్లో బిర్యానీ తింటున్నారా? అది రుచికరంగా ఉండేందుకు కొన్ని రసాయనాలు కలిపి ఉండొచ్చు!ఐస్‌క్రీమ్‌ను చూడగానే తినకుండా ఉండలేకపోతున్నారా? ఐస్ క్రీమ్ లో వాడే పాల ఉత్పత్తుల్లో హానికారక పదార్థాలు దాగిఉండొచ్చు! రోడ్డు పక్కన బండిలో వేగుతున్న మిర్చీ బజ్జీలను చూడగానేనోరూరుతోందా? జాగ్రత్త.. ఆ నూనె నాణ్యత ప్రశ్నార్థకమే! ఇవి అనుమానాలు కాదు. ఇటీవలరాష్ట్రఆహారపరిరక్షణాధికారుల తనిఖీల్లో వెలుగుచూసినవాస్తవాలు..**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రోడ్డు పక్కన మిర్చీ బండి.. ఫాస్ట్‌ఫుడ్ కేంద్రం.. నక్షత్రాల హెూటల్.. స్థాయి ఏదైనా వాటిలో లభించే ఆహార పదార్థాల్లో ఏదో ఒక రూపంలో కల్తీ జరుగుతూనే ఏ ఏ పదార్థాలలో ఈ కల్తీ జరుగుతుందో ఇటీవల రాష్ట్ర ఆహార పరిరక్షణ సంస్థ నిర్వహించిన తనిఖీల్లో వెల్లడైంది గుంటూరు జిల్లాలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న హెూటల్స్, టిఫిన్ బళ్ళు బజ్జి, ఇతర రకాల స్నాక్స్ విక్రయించే బళ్ళు, వారు వాడే నూనెలు, పదార్థాలు దాదాపు 60 నుంచి 70 శాతం కల్తీ ఉంటుందా అని చెబుతున్నారు. టీ పొడి, పాలు, పండ్లు, పప్పులు, సాస్‌లు, చక్కెరతో చేసే మిఠాయిలు, నూనె, కారంపొడి, బేకరీ ఉత్పత్తులు, నిల్వ, తీపి పదార్థాలు, హెూటళ్లలో తయారు చేసిన ఆహారాల వరకూ అన్నింటిలోనూ నాణ్యత ప్రమాణాలు తీసికట్టుగా మారాయని తెలుస్తోంది. ఫుడ్ కంట్రోల్ విభాగం అధికారులు దాడులు చేసి పట్టుకున్నా వదిలేస్తున్న సంఘటనలు గుంటూరు జిల్లాలో అనేకం ఉన్నాయి. కల్తీ నిరోధక చట్టం కింద నమోదు చేసినా నిందితులు శిక్షణ పడకుండా తప్పించుకుంటున్నారు.ఆహార పరిరక్షణాధికారులు ఏప్రిల్-2021 నుంచి మార్చి-2022 వరకు గుంటూరు జిల్లా వ్యాప్తంగా వేర్వేరు నమూనాలను సేకరించి, పరీక్షలు నిర్వహించగా.. ఇందులో దాదా పు 10% పదార్థాలు హానికరం, నాసిరకం, నకిలీవని వెల్లడైంది. వీటిలో దాదాపు 4 శాతం నమూనాలను హానికరమైనవిగా గుర్తించారు. నాణ్యత ప్రమాణాలు పాటించని ఆహారాలను తినడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నా యి. అప్పటికప్పుడు కనిపించే జీర్ణకోశ సమస్యలే కాకుండా.. దీర్ఘకాలంలో క్యాన్సర్‌వంటిప్రమాదకంమైన వ్యాధుల బారినపడే ప్రమాదముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**సిబ్బంది కొరతే అసలు కారణం**

ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం.. గ్రామీణ ప్రాంతంలో ప్రతి లక్ష మంది జనాభాకు ఒక ఆహార పరిరక్షణాధికారి, పట్టణ, నగర ప్రాంతాల్లో ప్రతి 50 వేల జనాభాకు ఒక అధికారి ఉండాలి. అయితే రాష్ట్రంలో 'ఆహార పరిరక్షణాధికారుల (ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్) పోస్టులు అనేకం ఖాళీగా ఉన్నాయి. దీంతో ఎప్పటికప్పుడు నిర్వహించాల్సిన నమూనాల సేకరణ, ప్రయోగశాలల్లో పరీక్షలు, నిత్యం పర్యవేక్షణ తదితర ప్రక్రియలుతూతూమంత్రంగా కొనసాగుతున్నాయనే విమర్శలున్నాయి. ఇటీవల 2020-21 సంవత్సరానికి ఆహార పరిరక్షణ నాణ్యత ప్రమాణాల సంస్థ కొన్ని లెక్కలను (ఎఫ్ఎస్ఎస్ఏఐ) విడుదల చేయగా.. ఇందులో మానవ వనరులు, సమాచార సేకరణ కేటగిరీలో రాష్ట్రంలో అనేక జిల్లాలకు 20 మార్కులకు గాను ఏడ నుంచి ఎనిమిది మాత్రమే వచ్చినట్లు తెలిసింది. గుంటూరు జిల్లా ఈ విషయంలో బాగా వెనకబడిపోయింది. జిల్లాలో ఆహార పరిరక్షణాధికారి కూడా లేరు. ఆహార పరిరక్షణ సంస్థ లోకొత్తగా కొంతమందిని నియమించడానికి ప్రభుత్వం అనుమతించినా.. ఇప్పటికీ ఆచరణకు నోచుకోలేదు. ఎన్ని నమూనాలు తీశారు? ఎన్నింటిని ల్యాబ్‌లకు పంపించారు? అనే అంశాలనూ మార్కుల కేటాయింపులో పరిగణనలోకి తీసుకుంటారు. అయితే మానవ వనరుల కొరత కారణంగా ఆ వేగం మందగించింది. ఈ అంశంలో 30 మార్కులకు గాను చాలా తక్కువగా వచ్చినట్లు తెలుస్తోంది..

**నిబంధనలు ఇలా**

రోడ్డు పక్కన మిర్చీ బజ్జీలు విక్రయించే బండ్లు మొదలుకొని ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు, నిల్వ ఆహార ఉత్పత్తులు, రెస్టారెంట్ల వరకూ అన్ని స్థాయిల్లోనూ ఆహార పరిరక్షణ అధికారులు క్రమం తప్పకుండా ఆహార నమూనాలను సేకరించి, వాటిని పరీక్షల కోసం పంపించాలి. ఇది జిల్లాలో ఎక్కడా జరిగిన దాఖలాలు కనిపించడం లేదు.ప్రమాణాలు లేనివి మూడు రకాలు: 1. హానికరం 2. నకిలీ (మిస్ బ్రాండెడ్) 3. నాసిరకం. ఈ మూడింటిపై కేసు నమోదు చేస్తారు. గతంలో కొన్ని కేసులు నమోదు చేసిన శిక్షణ పడినట్లుగా ఎక్కడా కనిపించవు.హానికరం..నాణ్యత లోపం..నకిలీ పలు రకాలుగా సాగుతోంది. వెన్న, నెయ్యి, ఐస్‌క్రీములు, ఇతర పాల ఉత్పత్తుల్లో 26.31 శాతం మాల్స్‌లో విక్రయించే నిల్వ పచ్చళ్లు, హెూటళ్లలోని ఆహారాల్లో దాదాపు 22 శాతం నకిలీ ఉన్నట్లు తెలుస్తోంది. మిఠాయిలకు వినియోగించే పదార్థాల్లో 12.10 శాతం కల్తీ ఉన్నట్లు గుర్తించారు.పండ్లు, కూరగాయల ఉత్పత్తులు (ఉదా?? జామ్, జెల్లీస్) తదితరాల్లో 10.05 శాతం కేకులు, బిస్కెట్లు, బన్నులు, పఫ్‌లు, సమోసాలు, తదితర బేకరీ ఉత్పత్తుల్లో 9.5 శాతం ఉంది టీ, కాఫీ, కోకో, చికోరీ తదితర పొడుల్లో 8.73 శాతం పాలల్లో 8.23 శాతం చిప్స్ లాంటి నిల్వ పదార్థాల్లో 8 శాతం వంటల్లో వాడే నూనెలు, వనస్పతిలలో 7 శాతం ఉప్పులో 4.48 శాతం ఉన్నట్లు తెలుస్తోంది. గింజధాన్యాలు, వాటి ఉత్పత్తుల్లో 2 శాతం సుగంధ ద్రవ్యాలు, మసాలా దినుసుల్లో 1.36 శాతం వీటికిసంబంధించిన పొడుల్లో 5.21 శాతం ఉంది. సుపారీ, పాన్ మసాలా, గుట్కా తినడం ఆరోగ్యానికి ప్రమాదకరం కాగా.. ఈ ఉత్పత్తుల్లో 14.34 శాతం మరింత హానికరమైనవి ఉన్నట్లు గతంలోగుర్తించారు.

**అమెరికాలో ఇలా..**

అమెరికా ప్రభుత్వం ఆహార కోడ్ (కచ్చితమైన ప్రమాణాలు),పరిశుభ్రమైన, ప్రమాణాలతో కూడిన ఆహారానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తుంది. ప్రతి రాష్ట్రంలో అక్కడి జనాభా మేరకు కనీసం రెండు నుంచి నాలుగు వరకు అత్యాధునిక ప్రయోగశాలలున్నాయి. హెూటళ్లలో కలుషితానికి అక్కడి మేనేజర్లను బాధ్యులుగా చేస్తారు. ప్రమాణాల మేరకు ఆహారం లేకుంటే కఠినంగా శిక్షిస్తారు. తయారీ కేంద్రాలు, విక్రయ కేంద్రాల నుంచి ఎప్పటికప్పుడు మాంసాహారం, శాకాహార నమూనాలను తీసుకుని.. అందులో ఈ-కొలి బ్యాక్టీరియా, పరిమితికి మించిన లవణ లోహాలను పరీక్షిస్తారు. ఆహారాన్ని నిల్వ చేసేందుకు ఉపయోగించే ఐస్‌ను తాగునీటితో తయారు చేయాలి.

# నమ్మకాన్ని వమ్ము చేయం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : 'ఎయిమ్స్ ను మంగళగిరికి తీసుకురావడంలో చంద్రబాబు నాయుడు కృషి ఎనలేనిది. ఎయిమ్స్ ను తీసుకురాకుంటే మూడు వేల ఉద్యోగాలు వచ్చేవే కావు. లోకేష్ గారు, తానుప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేయబోము' అని టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. మంగళగిరి మండలం నవులూరు గ్రామంలో బుధవారం సాయంత్రం జరిగిన కార్మిక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎయిమ్స్, ఎయిమ్స్ లో పనిచేసే సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 2014లో చంద్రబాబు పట్టుబట్టి మరి ఎయిమ్స్, మూడు యూనివర్సిటీలను రాజధాని ప్రాంతంలో తీసుకు రాగలిగారన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం మంగళగిరి పరిసరాల్లో యువతను గంజాయి, మత్తుమందుకు బానిసలను చేస్తుందని వివరించారు. మహిళలు తలుచుకుంటే ఆదిశక్తులుగా మారి ప్రభుత్వాలనే కూల్చేసిన చరిత్ర



మనకు విధితమేనని తెలిపారు. ఎయిమ్స్ చుట్టుపక్కల డ్రైన్ సిస్టం, డంపింగ్ యార్డ్ నిర్మూలన, తాగునీటి సమస్య వంటి ఎన్నో ఇబ్బందులతో ప్రజలు సతమతమవుతున్నారని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆయా సమస్యలపై దృష్టి పెడతామని పెమ్మసాని చెప్పారు. నారా లోకేష్ ఒక సింహం. ఎన్టీఆర్, చంద్రబాబు వంటి ఇద్దరు మహానుభావుల అంశ నుంచి ముందుకు వచ్చిన నారా లోకేష్ సింహం లాంటి వారు అని పెమ్మసాని తెలిపారు. ఆయన నియోజకవర్గం గురించి పడే కష్టం తన కళ్ళారా చూశానని, అలాంటి వ్యక్తి ఈ నియోజకవర్గానికి దొరకడం మంగళగిరి అదృష్టమని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తామి ద్దరం కలిసి ఐదేళ్ల తర్వాత మళ్లీ మీ ముం దుకు రావాలని, అలా వచ్చి మాట్లాడ టానికి ముందు తాము చెప్పిన పనిచేసి చూపించాలని ప్రజలకు ఆయన గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చ డంలో లోకేష్ వెనకాడ బోరని డాక్టర్ పెమ్మసాని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమం అనంతరం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయాన్ని ఆయన తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మంగళగిరి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త నందం అబద్దయ్య, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పాటిబండ్ల రామకృష్ణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మైనర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్డులతో ప్రచారం నిర్వహించిన దేశం పార్టీ కార్యకర్తలు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల గ్రామంలోని 11 వ వార్డులో బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రచారాన్ని నిర్వహించారు .బాబు. సూపర్ సిక్స్ పథకాలను తెలియజేసే కార్డులను చేతబట్టి ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు గూడూరు వెంకటరావు ,గద్దె వాసు వల్లూరు నరసింహారావు ,నిమ్మగడ్డ నాని, నక్కా చంటి ,కాకా బాబు, ఉన్నం బాబురావు, పి హర్ష తదితరులు పాల్గొన్నారు.

## శేషవాహనంపై శ్రీవారి నగరోత్సవం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ 25వ వార్షిక బ్రహ్మోత్సవములు సందర్భంగా బుధవారం స్వామిని శేషవాహనంపై నగరోత్సవం నిర్వహించారు. మూలవిరాట్‌లకు విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణ జరిగాయి. విష్వక్సేన ఆరాధన, సామూహిక, విష్ణు, లలితా సహస్రనామ హనుమాన్ చాలీసా పారాయణములు నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన శేషవాహనంపై ఉభయదేవేరి సమేతుడైన స్వామి ఉత్సవమూర్తులకు నగరోత్సవం నిర్వహించారు. రంగురంగుల విద్యుత్ దీప కాంతులు, బాణాసంచా వెలుగులు, మంగళవాయిద్యాల నడుమ నగరంలోని ప్రదాన వీధులలో నగరోత్సవం సాగింది. ఈ సందర్భంగా జరిగిన బ్రహ్మోత్సవముల సభకు ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య అధ్యక్షత వహించారు. శేషాచల ఆశ్రమం పీఠాధిపతి నిర్వికల్పానందస్వామి భక్తులను ఉద్దేశించి అనుగ్రహభాషణం చేశారు. సభలో కేంద్రశాఖ సంక్షేమ శాఖ ఛైర్మన్ వల్లూరి జయప్రకాష్ నారాయణ, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, విశ్రాంత న్యాయమూర్తి కె.జి. శంకర్, సాహితీవేత్తలు మల్లాప్రగడ శ్రీమన్నారాయణ, నోరి నారాయణమూర్తి, భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షుడు బొల్లేపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు లంకా విజయబాబు, ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, కోశాధికారి లంకా సూర్యనారాయణ, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, పుట్టగుంట ప్రభాకరరావు తదితరులు పాల్గొని బ్రహ్మోత్సవముల విశిష్టతను తెలిపారు.

## అలరించిన భక్తిగానల లహరి



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక నల్లచెరువు శ్రీ కోదండ రామాలయం ప్రాంగణంలో స్వరరాగసుధ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన భక్తిసంగీత విభావరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. గాయనీగాయకులు కె.వి. సాయిబాబాశర్మ, విజయలక్ష్మి, కృష్ణకుమారీలు తమగాత్రధారణలో పలు భక్తిగీతాలను శ్రావ్యంగా ఆలపించారు. కీబోర్డుపై ఈశ్వర్, డోలక్‌పై రామారావు వాయిద్య సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు కళకారులను ఘనంగా సత్కరించారు.

## ఏపీలో ఎన్డీయే కూటమికే లోక్‌సత్తా మద్దతు : జేపీ




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్‌లో భాజపా, తెదేపా, జనసేన (ఎన్డీయే) కూటమికి మద్దతిస్తున్నట్టు లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయా? అనే అనుమానం కలుగుతోందన్నారు. "ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకుంటారా? అనే సందేహం ఉంది. నిర్భయంగా నమ్మిన వారికి ఓటు వేయండి. సామాన్యుల జీవితాలు మారాలంటే అభివృద్ధి చూసి ఓటేయాలి. సంక్షేమం, అభివృద్ధి సమతూకం పాటించాలి. ఆర్థిక భవిష్యత్తు కాపాడేవారు ఎవరని ఆలోచించాలి. ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని నేతలు ఆడుకుంటున్నారు" అని జేపీ వ్యాఖ్యానించారు.

## తాయిలాలకు తెరలేపిన వైకాపా




గుంటూరు, మేజర్ న్యూస్ : ఓటర్లను ఆకర్షించేందుకు వైకాపా నాయకులు తాయిలాలకు తెరలేపారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో బుధవారం ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు దాదాపు 2వేల చీరలు స్వాధీనం చేసుకున్నారు. మంత్రి అంబటి రాంబాబు ప్రధాన అనుచరుడు విజయభాస్కర్‌రెడ్డికి చెందిన కేవీఆర్ మార్టులో ఓటర్లకు పంచేందుకు చీరలు సిద్ధంగా ఉంచారని ఎన్నికల అధికారులకు ఫిర్యాదు అందింది. వెంటనే స్పందించిన అధికారులు ఘటనా స్థలికి చేరుకుని చీరలు స్వాధీనం చేసుకున్నారు. విషయం తెలిసి అక్కడికి చేరుకున్న తెదేపా నాయకులతో వైకాపా నాయకులు వాగ్వాదానికి దిగారు. పోలీసులు రంగంలోకి దిగి ఇరువర్గాలను చెదరగొట్టారు.

## అరాచక పాలన అంతమే లక్ష్యం : నసీర్, వనమ నరేంద్ర, నేరెళ్ల సురేష్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు తూర్పు నియోజకవర్గం నెహ్రూనగర్ శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ లో జనసేన బీజేపీ పార్టీలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు తో సమావేశం అయిన గుంటూరు తూర్పు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ ఈ సందర్బంగా నసీర్ మాట్లాడుతు ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అరాచక పాలన అంతమోందించడానికి టిడిపి జనసేన బిజెపి పార్టీలు ఏకమైయ్యాయని రాష్ట్ర భవిష్యత్తు యువత భవిష్యత్తుని కాపోడికోటానికి సైకో ప్రభుత్వాన్ని తరిమికొట్టడానికి ప్రభుత్వ వ్యతిరేక ఓటును చిలనీకుండా ప్రజాహితం కోసం ఈరోజు మూడు పార్టీలు కలిశాయని కూటమి అభ్యర్థిగా ఈరోజు నన్ను ఎన్నుకోవడం జరిగిందని రాబోయే ఎన్నికల్లో ఏ విధమైనటువంటి ప్రణాళికలతో ముందుకెళ్లాలని ఈరోజు సమావేశమై చర్చించుకోవడం జరిగిందని పార్టీలు వేరైనా జండాలు వేరైనా ఒకే ఏజెండాతో ముందుకు సాగుతామని మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పని చేస్తామని ఈ సైకో ప్రభుత్వాన్ని కచ్చితంగా తరిమి కొడతామని గుంటూరు తూర్పు లో కూడా ఉమ్మడి ప్రభుత్వ జెండాన్ని ఎగరేసి తీరుతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బీజేపీ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రాజకీయ నాయకులా...రాక్షస మూకలా?



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదనే నైరాశ్యంలో వైసీపీ నేతలు ఎంతకైనా బరితెగిస్తూ... రాక్షస మూకలా దాడులకు తెగబడుతున్నారు. టీడీపీ ప్రత్తిపాడు నియోజకవర్గం అభ్యర్థి రామాంజనేయులుపై వైసీపీ రౌడీల దాడి జగన్‌రెడ్డి ఫ్యాక్షన్ రాజకీయాలకు నిదర్శనమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహన్ కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి బలసాని కిరణ్ వాలంటీర్లను గుంటూరు రప్పించి కానుకలు ఇచ్చి వచ్చే ఎన్నికల్లో తనకు అనుకూలంగా పనిచేయాలని కోరడం దుర్మార్గమన్నారు. ఈ విషయం తెలుసుకుని సమావేశాన్ని అడ్డుకోవడానికి వచ్చిన టీడీపీ అభ్యర్థి రామాంజనేయులుపై వైసీపీ మూకల దాడి అమానుషమన్నారు. వాలంటీర్లను ఎన్నికల విధులకు, ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉంచాలని ఎలక్షన్ కమిషన్ స్పష్టంగా చెప్పిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిబంధనలకు పాతరేస్తుందని మండిపడ్డారు. వాలంటీర్లతో సమావేశమవ్వడమే కాకుండా తనకు అనుకూలంగా పనిచేయాలని విజ్ఞప్తి చేయడం కోడ్ ఉల్లంఘించడం కాదా? నిలదీశారు. దాడిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన రామాంజనేయులుపై వైసీపీ మూక దాడులకు తెగబడటం హేయమైన చర్య అని అన్నారు. ఏపీలో ప్రజాస్వామ్యం లేదనడానికి ఇంతకంటే ఏం నిదర్శనం కావాలి? బాబాయ్‌ని గొడ్డలి వేటుకు బలిచేసిన జగన్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకుని వైసీపీ నేతలు, కార్యకర్తలు పేట్రేగిపోతున్నారు అని ధ్వజమెత్తారు. యథేచ్ఛగా కోడ్ ఉల్లంఘిస్తూ అరాచకాలకు తెగబడుతున్నారని, రాష్ట్రమేమైనా మీ జాగీరా? మీరు ఏం చేసినా చెల్లుతుందనకుంటున్నారా? అని మోహనకృష్ణ ప్రశ్నించారు. వైసీపీ అభ్యర్థులకు అడ్డగోలుగా ప్రచారం చేస్తున్న వాలంటీర్లపైనా, వాలంటీర్లను రాజకీయ ప్రచారానికి, ఓటర్లను ప్రలోభపెట్టేందుకు వాడుతున్న నేతలపైన ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలన్నారు. టీడీపీ నేత రామాంజనేయులపై దాడి చేసిన వైసీపీ శ్రేణులపై పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని మన్నవ మోహనకృష్ణ డిమాండ్ చేశారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఉద్యమించాలి



చల్లపల్లి మేజర్ న్యూస్ : రైతాంగం పై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా ఉద్యమించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్ పిలుపునిచ్చారు. కృష్ణాజిల్లా చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 23న భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించి, నిరసనలు తెలియజేయాలని ప్రకటించిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా రైతులు యువజన, విద్యార్థి సంఘాలను కలుపు కొని భగత్ సింగ్ కు నివాళులర్పించి కాగడాల ప్రదర్శన ద్వారా కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల అనుసరిస్తున్న వ్యతిరేక విధానాల పట్ల నిరసన వ్యక్తం చేయాలని పేర్కొన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో ఈ నెల 14 న 50 వేల మందికి పైగా రైతులతో బహిరంగ సభ జరిగిందని, ఈ సభను నిర్వీర్యం చేయడానికి మోడీ ప్రభుత్వం అనేక రకాల ప్రయత్నాల తో రైతులను ముందస్తు అరెస్టులు చేసి సభను సజావుగా సాగకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. ఒకపక్క సభలకు అనుమతిస్తూ మరోపక్క అది జరగకుండా ఇలాంటి చర్యలు తీసుకోవడం సమంజసం కాదన్నారు. రైతులు ఢిల్లీ కేంద్రంగా చేసిన ఉద్యమాన్ని విరమించేందుకు కేంద్ర ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నారే తప్ప వారు కొత్త కోరిక లేమి కోరడం లేదని పేర్కొన్నారు. రైతులకు లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలలో భాగంగా స్వామినాథన్ కమిషన్ సిఫార్సు ను అమలు చేయాలని పేర్కొన్నారు. మద్దతు ధరలకు గ్యారెంటీ చట్టం చేయాలని కోరారు. రైతాంగానికి ఉండే అప్పులను ఒక పర్యాయం రద్దు చేయాలని విన్నవించారు. రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని ఆర్ బి కే సెంటర్లకు తొలి 62 రోజులైనప్పటికీ నేటి వరకు వారి ఖాతాల్లో నగదు జమ కాలేదని ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్నీడు ఎలమందరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, పెనుమత్స ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

## గుంటూరు పశ్చిమ తెదేపా అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం - రావిపాటి సాయి కృష్ణ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య. బ్యూరో : తెలుగుయువత విభాగం సైనికుల మాదిరిగా నిర్విరామ కృషితో గుంటూరు పశ్చిమ తెదేపా అభ్యర్థిని పిడుగురాళ్ల మాధవి నీ భారీ మెజార్టీతో గెలిపిద్దామని గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ అన్నారు .ఈ సీటును గెలిచి తెదేపా అధినేత చంద్రబాబు నాయుడుకి చారిత్రక విజయాన్ని అందిస్తాం అని. అన్నారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ గుంటూరు పశ్చిమ టిడిపి జనసేన బిజెపి అభ్యర్థిగా ప్రకటించబడిన పిడుగురాళ్ళ (గల్లా) మాధవి గారి గుంటూరు పశ్చిమ ఎన్నికల కార్యాలయం జిటి రోడ్డు నందు ప్రారంభోత్సవం సందర్భముగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి మాధవి విజయాన్ని కాంక్షిస్తూ సైకిల్ గుర్తుతో కూడిన జ్ఞాపికను అందజేశారు. ఎన్నికల్లో గుంటురు పశ్చిమ అభ్యర్థి విజయంతో పాటు పార్లమెంటు పరిధిలోని ఎంపి పెమ్మసాని మరియు ఏడుగురు అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని సాయి కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్,జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి మన్నెం శ్రీనివాసరావు,గుంటూరు పశ్చిమ తెలుగుయువత ప్రధాన కార్యదర్శులు పూసల శ్రీనివాస్,షేక్ ఇమ్రాన్, ఉపాధ్యక్షులు పప్పుల రాంబాబు, కార్యనిర్వాహక కార్యదర్శి కోలా మల్లికార్జునరావు, తెలుగుయువత నాయకులు చిక్కాల శివరామకృష్ణ, శేషాద్రి సాంబశివరావు, బుల్లా కుమార్ బాబు, సన్నపు ఆదిత్యరెడ్డి,కళ్యాణ్, శ్రీధర్ తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## గుంటూరు తూర్పు వైసీపీ నుండి టీడీపీ లోకి భారీ చేరికలు



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరులోని 13వ డివిజన్ టీడీపీ నాయకులు షేక్ కరీముల్లా, తాడిబోయిన చిన్న బుజ్జి,చాందిని ప్రసాద్ ఆధ్వర్యంలో వైస్సార్సీపీ 13వ డివిజన్ ప్రెసిడెంట్ షేక్ ముస్తఫా తో పాటు వైసీపీ లోని 100 కుటుంబాలు గుంటూరు తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ చేతుల మీదుగా బుధవారం తెలుగుదేశం పార్టీ లో చేరారు.. మొహమ్మద్ నసీర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . ఈ కార్యక్రమంలో చిరంజీవి, హరి, రాము, రాజ్య లక్ష్మి, ధృతిక్, హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పొలాలు స్థలాలుగా మార్చేస్తున్నారోచ్...

**నిబంధనలు పాటించని భూ యజమానులు.**

**ఎన్నికల హడావిడిలో అధికారులు.**

**అదను చూసి రెచ్చిపోతున్న మట్టి మాఫియా.**

**ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి.**

**ఉన్నతాధికారులు స్పందించాలని మండల ప్రజల వినతి.**



**కృత్తివెన్ను మార్చి 20 మేజర్ న్యూస్ :** మండలంలో జాతీయ రహదారి వెంబడి ఉన్న పొలాలు స్థలాలుగా మారిపోతున్నాయి. 216 జాతీయ రహదారి కృత్తివెన్ను మండలం మీదుగా వెళ్లడంతో స్థానికంగా పొలాల రేట్లు పెరిగిపోయాయి. ఇక మెరక చేసిన స్థలాలు కైతే భారీ రేట్లు పలకటంతో భూ యజమానులు పొలాలను స్థలాలుగా మారుస్తున్నారు. గత కొంత కాలం నుంచి మట్టి తోలకాలు మండల వ్యాప్తంగా జోరుగా సాగుతున్నాయి. నిబంధ నలను తొంగలో తొక్కి వారి ఇష్టానుసారంగా మట్టి తోలకాలు జరపడంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి భారీగా గండి పడుతుంది. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చాలంటే మొదట ఆ భూ యజమాని ప్రభుత్వానికి అర్జీ పెట్టుకోవాల్సి ఉంటుంది. ఆ తరువాత ఆర్డీవో ఆ పొలాన్ని పరిశీలిస్తారు. అనంతరం ఆ భూమి విలువలో 5 శాతం పన్ను ప్రభుత్వానికి చెల్లించాలి. అప్పుడు ఆ భూమిని మెరక చేసుకోవాలి. అంతేకాకుండా ఆ పొలాన్ని మెరక చేసేందుకు తీసుకొచ్చే మట్టికి కూడా మైనింగ్ పర్మిషన్ తీసుకుని మట్టిని తరలించాల్సిన అవసరం ఉంది. ఇన్ని నిబంధనలు ఉన్నప్పటికీ ఎవరు వాటిని పట్టించుకోకుండా స్థానిక అధికారులకు ఎంతో కొంత ముట్టజెప్పి పనులు కాని చేస్తున్నారు. ప్రస్తుతం అధికారులంతా ఎన్నికల హడావిడిలో ఉండడంతో స్థానికంగా కొందరు బడాబాబులు ఈ కార్యక్రమానికి తెర లేపారు. సీతనపల్లి పంచాయతీ ఒంటిల్లు గ్రామ వద్ద ఒక బడా రైతు సుమారు 5 ఎకరాల భూమిని గత కొంతకాలంగా మెరక పనులు చేపట్టారు. బుధవారం రెవెన్యూ సిబ్బంది ఆ పనులు అడ్డుకుని మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేశారు. జాతీయ రహదారి వెంబడి అధికలోడు తో మట్టి ట్రాక్టర్లు ప్రయాణించటం పట్ల వాహనదారులకు ఇబ్బందిగా మారింది. ఈ మట్టి తోలకాల వల్ల జాతీయ రహదారిపై ప్రమాదాలు కూడా ఎక్కువగా జరుగుతున్నాయని ఉన్నతాధికారులు మట్టితోలకాలపై దృష్టి నిలిపి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**ఆర్ఐ శివప్రసాద్ వివరణ కోరగా..** ఒంటిల్లు గ్రామం వద్ద సుమారు 5 ఎకరాల వ్యవసాయ భూమిని ఎటువంటి అనుమతులు లేకుండా వ్యవసాయేతర భూమిగా మార్చుతున్నట్లు ఫిర్యాదు రావడంతో ఆ ప్రదేశానికి వెళ్లి మట్టి తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగింది. అనంతరం తహసీల్దార్ ఆదేశానుసారం ఒక్కొక్క ట్రాక్టర్ కి రూ. 1000 చొప్పున జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయేతర భూమిగా మార్చుకునే సమయంలో ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని అలాగే మైనింగ్ అనుమతులు తప్పకుండా తీసుకోవాలని తెలిపారు.

## నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన నాయకుడు బచ్చుల అర్జునుడు



**గన్నవరం, మార్చి 20, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మరణించి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా బుధవారం ఆయన సంవత్సరీకాన్ని వారి కుటుం బసభ్యులు మచిలీపట్నంలోని వారి నివాసంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి గన్నవరం నియోజకవర్గ టీ.డి.పి, జనసేన, బి.జె.పి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు బుధవారం మధ్యాహ్నం హాజరై బచ్చు ల అర్జునుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ బచ్చుల అర్జునుడు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో రాజకీయాల్లోకి వచ్చారని 1995 నుండి 2000 వరకు ప్రైమరీ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ సొసైటీ (పి.ఏ.సి.ఎస్) అధ్యక్షుడిగా, 2000 నుండి 2005 వరకు మచిలీపట్టణం మున్సిపాలిటీ ఛైర్మన్‌గా పనిచేసి, 2014లో కృష్ణా జిల్లా టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా నియమితుడై, 2017లో ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి జరిగిన ఎన్నికల్లో శాసనసభ్యుల కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారని, ఆయన 2020 లో తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా పనిచేశారని 2021 లో గన్నవరం నియోజకవర్గ టి.డి.పి ఇంచార్జి బాధ్యతలు చేపట్టి నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన చెరగని ముద్రవేశారని, పార్టీ కోసం అనునిత్యం శ్రమించి ఎనలేని కృషిచేశారని కొనియాడారు. అయితే జనవరి 28 న గుండెపోటుకు గురైన 65 యేళ్ల బచ్చుల అర్జునుడు విజయవాడలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో 2023 మార్చి 2న తుదిశ్వాస విడిచారని, ఆయన లేని లోటు పార్టీకి తీరని నష్టం అని యార్లగడ్డ అన్నారు. ఈ సందర్భంగా బ చ్చుల అర్జునుడు కుమారులు బచ్చుల సుబ్రహ్మణ్యం (బోసు), బచ్చుల నాగ బాబును కలసి వ్యక్తిగతంగా తాను, పార్టీ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడవల్లి నరసయ్య, బొప్పన హరికృష్ణ, మూల్పూరి సాయి కల్యాణి, కొసరాజు సాయి, పరచూరి నరేష్, మేడేపల్లి.రమ, కోనేరు సందీప్, బోడపాటి రవికుమార్, సర్నాల బాలాజీ, మండవ రమ్యకృష్ణ, సుజాత, తాటి పాముల నాగయ్య, కంచర్ల సూర్య, కొమ్మినేని బాబి తదితరులు పాల్గొన్నారు.

## 588 మంది విద్యార్థులకు 6 గైహాజరు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** 10 వ తరగతి పరీక్షలు 3 వ రోజు ప్రశాంతంగా ముగిసాయి. అవనిగడ్డలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల శ్రీ చైతన్య స్కూల్, ఎన్.ఆర్.ఐ వికాస్ స్కూల్సలో 10 వ తరగతి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. బుధవారం పరీక్షలు జరుగుతున్న 3 వ రోజు ఇంగ్లీషు పేపర్కు మొత్తం 588 మంది విద్యార్థులకు గానూ 3 వ రోజు 6 గురు విద్యార్థులు పరీక్షలకు గైహాజరైనట్లు ఎం.ఇ.ఒ ఎన్ శివశంకరరావు తెలిపారు. ఎన్. ఆర్.ఐ వికాస్ స్కూల్‌లో 230 మంది విద్యార్థులకు గానూ 227 మంది హా జరై ముగ్గురు గైహాజరు కాగా, శ్రీ చైతన్య స్కూల్161 మంది విద్యార్థులకు గానూ 161 మంది, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 197 మంది విద్యార్థులకు గానూ 194 మంది విద్యార్థులు హాజరై ముగ్గురు గైహాజరయ్యారు.

## సమస్యలను అడిగి తెలుసుకున్న కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** మచిలీపట్నం ఫిష్ మార్కెట్, కూరగా యల మార్కెట్‌లో షాపుల్లో ఉన్న వ్యాపారస్తులతో, వినియోగదారుల దగ్గరకు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ, తెదేపా జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీను కలిసిన నూర్ భాషా సంఘం నాయకులు



**నందిగామ, మార్చి 20, మేజర్ న్యూస్:** పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా నందిగామ నూర్ భాషా ల సంక్షేమ సంఘం నాయకులు కలేశారు. ఈ సం దర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తోనే నూర్ భాషాల సంక్షేమం, అభివృద్ధి.. రానున్న ఎన్నికల్లో మరోసారి జగన న్నను ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు సహకరించాలని కోరారు. చంద్రబాబు కేవలం దూదేకుల కులస్తుల ఓట్లను దండుకునేందుకే అనేక వాగ్దానాలు చేశారు.. వాటిలో ఒక్కటి కూడా నెరవేర్చిన పాపాన పోలేదు.. వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో దూదేకుల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి.. వారికి సముచిత స్థానం కల్పించారు .నూర్ భాషా సంక్షేమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం ఆయనను శాలువాతో నూర్ భాషాల సంఘ నాయకులు సత్కరించారు.చంద్రబాబు ఆదరణ పథ కం కింద పనిముట్లను అరకొరగా కొంత మందికి ఇచ్చి చేతు లు దులుపు కోవడం తప్ప చేసిందేమీ లేదు... వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవ్వగానే.. దూదేకుల కులస్తులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి కృషి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇవోపీఆర్డీ శైలజా కుమారిపై చర్యలు తీసుకోవాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మే నెలలో కేంద్ర ఎన్నికలు జరుగుతున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూలు ప్రకటించినా తరుణం నుండి ఎన్నికల ప్రవర్తనా నియమాలను ఉల్లంఘిస్తూ ఎన్నికల నియమాలు తుంగలో తొక్కి లబ్ధిదారులకు ఇళ్ళ స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం చేస్తూ మళ్ళీ మీరు అంతా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలంటూ ఇళ్ళు నిర్మించు కుంటే 5 లక్షల రూపాయలు ఇస్తాడని ఇఓపిఆర్డి శైలజా కుమారి ప్రచారం చేస్తున్నారని ఆమెపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ సునీల్ కుమార్‌కు బుధవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వం అధికారంలో ఉండగా ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకానికి ముఖ్యమంత్రి ఫోటోతో ఇచ్చి అదే విధంగా ఇళ్ళస్థల పట్టాలు ఇళ్ళు కానీ వగైరా అన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఫోటోతో అందచేశారని వాటిని సంబంధిత సచివాలయ అధికారులతో గ్రామ పంచాయితీ కార్యదర్శులతో సేకరించి నియోజకవర్గంలో ఇళ్ళస్థల పట్టాలు అన్ని సేకరించి ఆర్.ఓ జి బాల సుబ్రహ్మణ్యం కార్యాలయంలో జాగ్రత్త చేయా లని కోరారు. ఎన్నికల కోడ్ అయిన తరువాత లబ్ధిదారులకు అందించే ఏర్పా టు చేయాలన్నారు. ఇ.ఒ.పి.ఆర్.డి అయిన శైలజా కుమారి వైయస్ఆర్ కాం గ్రెస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు భార్య అను విషయం ప్రజలందరికి తెలుసు అని ప్రభుత్వం ఉన్న 5 సంవత్సరాలు నియోజకవర్గంలోని అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాల్లోని శాసనసభ్యులు సూచనల మేరకే కార్యకర్తలకు పనులు చేశారని అవనిగడ్డ, కోడూరు, మండలాలకు సంబంధించి ఎం.పి.డి.ఓ లు బదిలీ అయిన సమ యంలో మరో అధికారి రాకుండా ఆమె ఇన్‌చార్జ్ ఎం.పి.డి.ఓ గా పనిచేశారని అధికారిగా ఉండి పక్కా వైయస్ఆర్ పార్టీ నాయకురాలిగా పనిచేస్తున్న మాట నూటికి నూరు శాతం వాస్తవం అని ఎన్నికల సమయంలో ఇతర జిల్లాల నుండి అధికారులను బదిలీ చేసే ప్రక్రియలో అవనిగడ్డ ఎం.పి.డి.ఓ గా గుంటూరు జిల్లా నుండి వేశారని ఎన్నికల నియమావళి రాకముందు 5 రోజుల ముందుగా తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో నివేశన స్థలాల రిజిస్ట్రే షన్ పట్టాల పంపిణీ కార్యక్రమం పెట్టి శాసనసభ్యులుగా సింహాద్రి రమేష్ బాబుకు, ఎం.పిగా సింహాద్రి చంద్రశేఖర్‌కు ఓట్లు వేయాలని అధికార సమావే శంలోనే చెప్పారన్నారు. ప్రకటన వెలువడిన రోజునే ఎన్.ఆర్.ఐ స్కూల్‌లో వాలంటీర్లతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల సమ యంలో వైయస్ఆర్ పార్టీకి అనుకూలంగా ఏ విధంగా నడవాలో దిశానిర్దేశ్యం చేశారన్నారు. ఈ సమావేశానికి సదరు అధికారి ఇ.ఒ.పి.ఆర్.డి తెర వెనుక ఉండి నడి పించారని 19 వ తేది రాత్రి అవనిగడ్డ పంచాయితీ కార్యాలయంలో 8 గంటల వరకు పంచాయితీ కార్యద ర్శులతో సచివాలయ సిబ్బందితో, వైయస్.ఆర్.పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలను వైయ స్.ఆర్.పార్టీకి అనుకూలంగా నడిచే విధంగా చెప్పారు. గతంలో ఈ అధికారిపై ఎన్నో అభియోగాలు ఉన్నాయని పలు మార్లు పత్రికల్లో ప్రతిపక్ష సర్పంచ్‌లపై వివక్షతో మాట్లాడి అధికార పార్టీకి అనుకూలంగా చేయాలి లేని పక్షంతో ఎం.ఎల్.ఏతో చెప్పించాలి అన్న సందర్భాలు కూడా అనేకం ఉన్నాయని సదరు అధికారి శైలజా కుమారి రెండు నెలలు తక్కువగా 5 సంవత్సరాల కాలం శాసనసభ్యూరాలిగా తొటి అధికారులతో ప్రవర్తించిందని శైలజా కుమారిని వేరే జిల్లాకి బదిలీ చేయాలని కోరుతూ ఈ విషయంపై పూర్తి విచారణ చేయాలని కోరారు. ఎన్నికల్లో వైయస్ఆర్ పార్టీ అభ్యర్థికి శైలజా కుమారి షాడోగా పనిచేస్తుందని ఈ విషయం సాటి అధికారులు బహిరంగంగా చెప్పలేని పరిస్థితి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల రాంమోహన్‌రావు, మేడికొండ విజయ్, యలవర్తి చిన్న, రేపల్లె అంకినీడు, కొల్లూరి ఇమ్మానియేలుతో పాటు పలువురు పాల్గొన్నారు.



## ఓటు హక్కుపై అవగాహన కల్పించిన కళ్ళం విద్యార్థులు

గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: నగర శివారు చౌడవరం కళ్ళం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తమ దత్తత గ్రామమైన పొత్తూరులో పలు కార్యక్రమాల నిర్వహించారు. ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. యూనివర్సిటీ ఆదేశాల మేరకు గ్రామంలో ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఉమాశంకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి ఎస్ బి రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాసరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి శ్యామలనగర్ రైల్వే గేట్ మూసివేత



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: నగరంలోని శ్యామల నగర్ రైల్వే గేటును మరమ్మత్తులు కారణంగా ఐదు రోజులు మూసి వేస్తున్నట్లు మండల రైల్వే అధికారి బుధవారం తెలిపారు. ఈనెల 21 వ తేదీ గురు వారం నుంచి 25 వ తేదీ వరకు, ప్రతి రోజూ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు మూస్తున్నట్లు చెప్పారు. వాహనదారులు కంకర గుంట ఫ్లైఓవర్, అండర్ పాస్ ద్వారా రాకపోకలు సాగించాలని సూచించారు.

## ముత్యపు పందిరి వాహనంలో మురిపించిన నరసింహస్వామి



మంగళగిరి, మేజర్ న్యూస్: శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం స్వామి వారికి ముత్యాల పందిరి వాహన సేవ నిర్వహించారు. ముత్యపు పందిరి వాహనంలో శ్రీ దేవీ భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహ స్వామీ వారు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామీ వారిని ప్రత్యేకమైన పూల మాలలతో అలంకరించారు. గ్రామోత్సవంలో భాగంగా మాడవీధుల్లో కోలాటం, చండీమేళంతో పాటు ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కళారూపాలు భక్తులతో పాటు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ ఉత్సవానికి శాశ్వత కైంకర్యపరులుగా విజయవాడకు చెందిన ఉపేంద్ర వర్మ వ్యవహరించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి రామకోటిరెడ్డి ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఎన్నికల వసతులను పరిశీలించిన జిల్లా ఎస్పీ తుషార్ దూడి



పొన్నూరు మేజర్ న్యూస్ : ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు నిర్వహణకు అందరూ సహకరించండని జిల్లా ఎస్పీ తుషార్ దూడి కోరారు. రాబోయే సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం కొరకు పొన్నూరు నియోజకవర్గానికి కేంద్ర బలగాలు రాగా వారికి పొన్నూరు మండల పరిధిలోని చింతలపూడి ఇంజనీరింగ్ కాలేజీ నందు వసతి ఏర్పాట్లు చేయడమైనది . వారికి వసతుల ఏర్పాట్లను స్వయంగా గుంటూరు జిల్లా ఎస్పీ అయిన తుషార్ దూడి ఐపీఎస్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ఉండేందుకు తగు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. సమస్యాత్మక గ్రామాలు పట్టణంలోని పలు ప్రాంతాలలో గట్టి కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రపంచ శాంతియుత మతాలలో బుద్ధిజం ఒకటి



మంగళగిరి,మేజర్ న్యూస్: ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ మతాలలో బౌద్ధ మతం శాంతియుత మతంగా నిలుస్తుందటంలో సందేహం లేదని అమెరికాలోని కొలరాడో విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఫెడరిక్ లారెన్స్ కూలిడ్జ్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని బుద్ధిజం విభాగం ఆధ్వర్యంలో 'బుద్దిస్ట్ ఫిలాసఫీ ఆఫ్ మైండ్ అండ్ కాగ్నిటివ్ సైన్స్ విత్ హ్యూమన్ మోరల్ ఎక్స్పీరియన్స్' అనే అంశంపై మూడు రోజుల గ్లోబల్ సెమినార్ బుధవారం ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమానికి రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ అధ్యక్షత వహించారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న ఆచార్య ఫెడరిక్ లారెన్స్ కూలిడ్జ్ మాట్లాడుతూ బౌద్ధమతంలో హిందూ,జైన వంటి ఇతర మతాల భాగస్వామ్యం చేయబడినట్లు పేర్కొన్నారు. అన్ని మానవ ప్రవర్తనలు,మనస్సులను ప్రభావితం చేసే జన్య సిద్ధాంతాలలో బౌద్ధం ఇమిడి ఉన్నట్లు పేర్కొన్నారు. కాబట్టి అహింసా వంటి తత్వశాస్త్రాల కోసం నాడీ సంబంధిత మనసులో బౌద్ధం ఉండవచ్చు అన్నారు. ఇది కచ్చితంగా ఇతర మతాల కంటే ముందే ఉందని వివరించారు. అహింసలో కొంత భాగం జెనాఫోబియా,లైంగిక, దూకుడు వంటి వారి సహజమైన ఆధార ప్రేరణల నుండి మానవులను విడిపించడానికి బౌద్ధమతం దోహదపడుతుందని పేర్కొన్నారు. సహజ మానవ భావోద్వేగాలను నియంత్రించగలగడం, అహింస,శాంతి బౌద్ధ తత్వాలకు ముఖ్యమైన నాడీ శాస్త్రం ఆధారం అని వివరించారు. ప్రపంచంలో మానవ ఆలోచనలను, స్వభావాలను ప్రభావితం చేసే మతంగా బౌద్ధమతం నిలుస్తుందని వివరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపకులపతి ఆచార్య పి. రాజశేఖర్ మాట్లాడుతూ మానవ జీవన గమనంలో బౌద్ధమతం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. క్రైస్తవం, హిందూ,పార్సీ,జైన్ వంటి మతాలతో పోలిస్తే బౌద్ధాన్ని సులభంగా అర్థం చేసుకోగలమని వివరించారు. బుద్ధిజం ద్వారా మానవ మనుగడ సానుకూల దృక్పథం వైపు పయనిస్తుందన్నారు. మనసు,శరీరం ఒకే చోట ఉన్నా దానిలో మార్పు సవాలతో కూడుకున్నదన్నారు. ఇందులో ముఖ్యంగా జ్ఞానంతో జీవించిన వారికి మరణ భయం ఉండదని పేర్కొన్నారు. ఆధునిక శాస్త్రీయ అవసరంగా బుద్ధిజం నిలుస్తుందని వివరించారు. బౌద్ధమతంలో శాంతి,దయ, సహాయం వంటివి కనిపిస్తాయని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలోని బుద్ధిజం విభాగం ఈ సదస్సు ద్వారా మరో మెట్టుకు ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ నలుమూలల నుంచి వచ్చిన 16 మంది విదేశీయులతో విశ్వవిద్యాలయ చరిత్రలో బుద్ధిజం సదస్సు నిలిచిపోతుందని సంతోషం వ్యక్తం చేశారు. సదస్సు డైరెక్టర్ ఆచార్య ఎల్.ఉదయ్ కుమార్ సదస్సు ఉద్దేశాలను, లక్ష్యాలను వివరించారు. ఈ సదస్సులో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్ స్వరూప రాణి,తైవాన్, వియత్నాం,అమెరికా,లావోస్, జపాన్,మయన్మార్,నేపాల్, శ్రీలంక వంటి దేశాల నుంచి 16 మంది విదేశీ అధ్యాపకులు, ఐఐటీ ల నుంచి 17 మంది అధ్యాపకులు,కేంద్రీయ విశ్వవిద్యాలయాల నుంచి 20 మంది,రాష్ట్రస్థాయి యూనివర్సిటీల నుంచి 32 మంది సదస్సుకు పరిశోధన పత్రాలు పంపించారని పేర్కొన్నారు. ఈ సదస్సులో బుద్ధిజం విభాగం అధ్యాపకులు డాక్టర్ దిలీప్ కుమార్,డాక్టర్ శేషగిరిరావు, వర్సిటీ పరిపాలన అధికారులు,విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశోధకులు, మాంకులు పాల్గొన్నారు.

## ఓఎస్ డి సునీతకు ఔట్ స్టాండింగ్ ఉమెన్ రీసెర్చర్ అవార్డు



మంగళగిరి,మేజర్ న్యూస్: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని జువాలజీ అండ్ ఆక్వా కల్చర్ విభాగంలో విస్తృత పరిశోధనలు చేస్తున్నందుకు ఓ ఎస్ డి,జువాలజీ– ఆక్వా కల్చర్ విభాగాధిపతి ఆచార్య కే. సునీత కు 'అవుట్ స్టాండింగ్ ఉమెన్ రీసెర్చర్ ఇన్ జువాలజీ' అవార్డుకు ఎంపిక చేశారు. ఈ మేరకు తమిళనాడులోని వీనస్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సెంటర్ ఫర్ ఉమెన్ డెవలప్మెంట్ కేటగిరిలో అవార్డును ప్రకటించారు. వేనస్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ బోర్డు మేనేజ్మెంట్, వివా 2024 ఎక్స్పర్ట్ కమిటీ నివేదికతో పాటు అపెక్స్ కమిటీ సూచనలను పరిగణలోకి తీసుకొని ఈ అవార్డుకు సునీతను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీనస్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఎన్నో సంవత్సరాలుగా ప్రతిష్టాత్మకంగా కార్యకలాపాలు కొనసాగిస్తుందని అన్నారు. అవుట్ స్టాండింగ్ ఉమెన్ రీసెర్చర్ అవార్డుకు నన్ను ఎంపిక చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న రోజుల్లో తన పరిశోధనలు విస్తృతం చేసి విశ్వవిద్యాలయానికి మరింత ఉన్నతి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఓఎస్డి సునీత ను విసి ఆచార్య పి. రాజశేఖర్,రెక్టార్ ఆచార్య పి. వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కే.గంగాధరరావు తదితరులు అభినందనలు తెలియజేశారు.

# ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సులువుగా లక్ష్యసాధన

మంగళగిరి,మేజర్ న్యూస్: మానవ ఆలోచనలు ఎన్నో రకాల సూపర్ కంప్యూటర్లను తయారు చేసే జ్ఞానం గలదని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకొని అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చునని డాక్టర్ బుద్దా చంద్రశేఖర్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఐక్యూఏసి సెల్ ఆధ్వర్యంలో బుధవారం విద్యారంగంలో ఆధునిక సాంకేతిక సాధనం 'అనువదిని' పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐక్యూఏసి డైరెక్టర్ ఆచార్య సంధ్యకోలే అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న న్యూఢిల్లీలోని ఏఐసిటిఈ చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్దా చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే మొట్టమొదటిగా అనువదిని అనే సాఫ్ట్వేర్ టూల్ ను భారతదేశం రూపొందించింది అని పేర్కొన్నారు. ఈ టూల్ వినియోగించి వీడియోలను ఒక భాష నుంచి మరొక భాషకు,ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి సాధనం ద్వారా అనుకున్న ఫోటోలను క్రియేట్ చేసుకోవడం,పిడిఎఫ్ రూపంలో ఉన్న పుస్తకాలను ఇతర భాషల్లోకి తర్జుమా చేయటం,ఇతర భాషల్లో ఉన్న వీడియోలను మనకు నచ్చిన భాషలోకి మార్చుకోవడం వంటివి సులభంగా చేసుకోవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020కు అనువదిని టూల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. భారతదేశం లో వచ్చిన కొత్త మార్పుల్లో జాతీయ విద్యా విధానం ఎంతో ప్రతిష్టాత్మకమైనదని వివరించారు. దీని ద్వారా విద్యార్థులు నచ్చిన భాషలో, నచ్చిన కోర్సును ఎంపిక చేసుకోవచ్చని,ఒక కోర్సు నుంచి మరొక కోర్సు కు బదిలీ అవ్వచ్చని సూచించారు. ప్రపంచంలోనే భారతదేశం రూపొందించిన ఈ యూనివర్సల్ టూల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను మించిన కంటెంట్ ను అందిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ టూల్ ను వినియోగించి అవసరమైన లక్ష్యాలను త్వరితగతిన చేరుకోవచ్చునన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న వీసీ ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. నూతనంగా కెరియర్ లాంజ్ ను ప్రారంభించామని ఇందులో విద్యార్థి కి



సంబంధించిన బయోడేటాను సమర్పించినట్లయితే అతని అర్హతలకు తగ్గ ఉద్యోగాలకు విశ్వవిద్యాలయమే దరఖాస్తు చేసుకునే వీలు కల్పిస్తుందన్నారు. తద్వారా కోర్సు పూర్తిచేసుకుని వెళ్లే లోగా ఉద్యోగంతో పొందే ఆలోచనను విశ్వవిద్యాలయం తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరి పట్ల సోదర భావంతో మెలగాలని తద్వారా సానుకూల దృక్పథం ఏర్పడి మంచి ఆలోచన వైపు పయనిస్తారని పేర్కొన్నారు. భవిష్యత్తులో స్థిరపడిన విద్యార్థులు వర్సిటీ కీర్తి ప్రతిష్టలు పెంచేలా ఎదగాలన్నారు. ఆచార్య సంధ్యకోలే మాట్లాడుతూ ఉన్నత విద్యారంగంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మిషన్ లెర్నింగ్,బిగ్ డేటా ఎనాలసిస్ వంటి రంగాలు ప్రత్యేక పాత్రను పోషిస్తున్నాయన్నారు. వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని లక్ష్యాలను సాధించాలని చూపించారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిద్దయ్య ,ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాసరెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ప్రమీలారాణి ఐక్యూఏసి అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ గోపికృష్ణ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.